
# ప్రజాభూమి
Prajabhoomi Telugu Daily
www.prajabhoomi.com

వినయంలేని విద్య
సుగుణంలేని రూపం
ఉపయోగం కాని ధనం
శౌర్యంలేని ఆయుధం
ఆకలిలేని భోజనం
పరోపకారం చేయని జీవితం వ్యర్థం


తెలంగాణ ఎడిటర్ విప్పల చంద్రశేఖర్ | ఆదివారం | 08.12.2024 | పేజీలు : 08 | నమూన సంచిక | వెల : అమూల్యం


# తెలంగాణ సిగలో మరో మణిహారం



- యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ జాతికి అంకితం
- మిగులు విద్యుత్తు కలిగిన రాష్ట్రం దిశగా అడుగులు
- 2025 మార్చినాటికి పూర్తి స్థాయిలో విద్యుత్ ఉత్పత్తి
- 2,400 మెగావాట్ల విద్యుదుత్పత్తికి సన్నద్ధం
- జాతికి అంకితంచేసిన సీఎం రేవంత్ రెడ్డి

నల్గొండ, ప్రజాభూమి

ఈ ఏడాది కాలంలో కేసీఆర్ ఏనాడైనా ప్రతిపక్ష నేతగా తన పాత్రను పోషించారా? బీఆర్ఎస్ హయాంలో తమ ఎమ్మెల్యేలను లాక్కుంటే వెనుకడుగు వేయకుండా పోరాడామని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. గెలిస్తే ఉప్పొంగిపోవడం... ఓడితే కుంగిపోవడం కేసీఆర్ స్థాయికి తగదన్నారు. తాను గతంలో ఎమ్మెల్యేగా ఓడిపోయినప్పటికీ ప్రజల్లోనే ఉండి ఎంపీగా గెలిచానన్నారు. కానీ కేసీఆర్ ఒక్కసారి ఓడిపోతే కుంగిపోయి ఫాంహౌస్‌లోకి వెళ్లారని ఎద్దేవా చేశారు. నల్గొండలో నిర్వహించిన కాంగ్రెస్ విజయోత్సవ సభలో ఆయన మాట్లాడారు. కేసీఆర్ గాలి బ్యాచ్‌ను తమ పైకి వదిలి వెళ్లారని మండిపడ్డారు. ప్రభుత్వం ఏ అభివృద్ధి కార్యక్రమం చేపట్టినా వద్దంటున్నారని, అలా చేస్తే తెలంగాణ ముందుకు ఎలా వెళుతుందని ప్రశ్నించారు. సంక్రాంతి తర్వాత రైతు భరోసా నిధులు వేస్తామని... రైతుల ఖాతాల్లో డబ్బులు పడుతుంటే బీఆర్ఎస్ నేతల గుండెలు లబ్‌డబ్ అంటూ కొట్టుకోవాలన్నారు. రైతులు సన్నాలు పండించాలని విజ్ఞప్తి చేశారు. ఎయిర్ పోర్టుకు కూతవేటు

మిగతా 2లో...



## కేసీఆర్ ఏనాడైనా ప్రతిపక్ష పాత్రను పోషించారా?

- గెలిస్తే ఉప్పొంగడం... ఓడితే కుంగిపోవడమా కేసీఆర్?
- కేసీఆర్ స్థాయికి కుంగిపోవడం తగదు
- ఓడిపోగానే ఫాంహౌస్‌కు వెళ్లిపోయారు
- కేసీఆర్ గాలి బ్యాచ్‌ను తమ పైకి వదిలి వెళ్లారు
- నల్గొండలో కాంగ్రెస్ విజయోత్సవ సభ నిర్వహణలో సీఎం రేవంత్ వెల్లడి
- మీరు దొంగల బండి ఎక్కితే మీపై ఉన్న గౌరవం పోతది
- కిషన్‌రెడ్డి, ఈటల రాజేందర్‌కు సూచన
- బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టు ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి

## అప్పులు చేసి రాష్ట్రాన్ని నడిపిస్తున్నారు

- ఇచ్చిన హామీలను అమలుచేయకుండా కాంగ్రెస్ తెలంగాణ ప్రజలను మోసం చేసింది
- హిమాచల్‌ప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల్లో కూడా అబద్ధపు హామీలతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది
- బిజెపి ప్రజల వికాసానికి పనిచేస్తే..కాంగ్రెస్ స్వలాభం కోసం పనిచేస్తుంది
- తెలంగాణ రాష్ట్రానికి మోడీ అత్యంత ప్రాధాన్యం ఇచ్చారు
- సరూర్‌నగర్ సభలో బిజెపి జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డా వెల్లడి


2 లో



## తెలంగాణలో మరోసారి భూప్రకంపనలు

- మహబూబ్‌నగర్ జిల్లాలోని పలు ప్రాంతాల్లో ఘటన
- రిక్టర్ స్కేలుపై భూకంప తీవ్రత 3.0గా నమోదైనట్లు అధికారులు వెల్లడి

2 లో



## మీ పోరాటానికి అండగా ఉంటాం

- ప్రభుత్వం వేధింపులను మానుకోవాలి
- బాధితుల డిమాండ్లను పరిష్కరించాలి
- లగచర్ల బాధితుల పక్షాన బీఆర్ఎస్ పోరాటం
- అసెంబ్లీ సమావేశాల్లో లగచర్ల అంశం లేవనెత్తుతాం
- భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- కేటీఆర్‌ను కలిసిన లగచర్ల భూసేకరణ బాధితులు



2 లో

## స్కూల్ బాత్‌రూంలో యాసిడ్

- రక్తపు వాంతులు చేసుకున్న విద్యార్థులు
- చింతల్‌లోని శ్రీచైతన్య పాఠశాలలో ఘటన



2 లో

## మహిళల ఆర్థికాభివృద్ధికి కృషి

- ఏటా రూ. 20వేల కోట్ల వడ్డీలేని రుణాలు
- ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

హైదరాబాద్, ప్రజాభూమి

మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేసేలా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని... ఇందులో భాగంగానే ఏటా రూ. 20వేల కోట్ల వడ్డీలేని రుణాలను అందిస్తున్నామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. ఐదేళ్లలో రూ.లక్ష కోట్ల మేర రుణాలు మహిళలకు ఇవ్వాలని నిర్దేశించుకున్నామన్నారు.

మిగతా 2లో...



## నిబంధనల ప్రకారం కోడెల పంపిణీ

- దుష్ప్రచారం చేస్తే చర్యలు తప్పవు
- వేములవాడ వివాదంపై మంత్రి కొండా సురేఖ

హైదరాబాద్,ప్రజాభూమి

వేములవాడ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలోని కోడెలను అక్రమంగా విక్రయించినట్లు వచ్చిన వార్తల్లో నిజంలేదని మంత్రి కొండా సురేఖ స్పష్టం చేశారు. తెలంగాణ అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయశాఖల

మిగతా 2లో..



## నిర్మాత దిల్ రాజుకు అత్యున్నత పదవి

- తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్‌గా నియామకం
- ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం

వివరాలు 2లో



# తెలంగాణలో మరోసారి భూప్రకంపనలు

హైదరాబాద్,ప్రజాభూమి

తెలంగాణను మరోసారి భూప్రకంపనలు వణికించాయి. మహబూబ్‌నగర్ జిల్లాలోని పలు ప్రాంతాల్లో శనివారం మధ్యాహ్నం 1.22 గంటల ప్రాంతంలో కొద్ది సెకండ్ల పాటు భూమి కంపించింది. రిక్టర్ స్కేలుపై భూకంప తీవ్రత 3.0గా నమోదైనట్లు అధికారులు తెలిపారు. కౌకుంట్ల మండలం దాసరిపల్లి సమీపంలో భూకంప కేంద్రాన్ని గుర్తించారు. దీని ప్రభావంతో కృష్ణ పరివాహక ప్రాంతంలో, జూరాల ప్రాజెక్టుకు ఎగువ, దిగువన ప్రాంతాల్లో భూప్రకంపలు వచ్చాయి. మూడు రోజుల కిందట కూడా తెలుగు రాష్ట్రాల్లో భూప్రకంనపలు సంచలనం సృష్టించాయి. రిక్టర్ స్కేలుపై 5.3 తీవ్రతతో గోదావరి పరివాహక ప్రాంతాల్లో వచ్చిన ఈ భూకంపం కారణంగా తెలంగాణలోని హైదరాబాద్, హనుమకొండ, వరంగల్, కరీంనగర్, సిద్దిపేట, నల్గొండ, కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల్లో ఏడు సెకండ్ల దాకా భూ ప్రకంపనలు వచ్చాయి. తెలంగాణలోని ములుగు జిల్లా మేడారంలో భూకంపం కేంద్రాన్ని గుర్తించారు. భూకంపం కేంద్రానికి చుట్టూ 232 కిలోమీటర్ల పరిధిలో దాని ప్రభావం కనిపించినట్టు పేర్కొన్నారు. తెలంగాణతోపాటు ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్‌లో ప్రకంపనలు చోటుచేసుకున్నాయని తెలిపారు. ఇంతకుముందు 2018లో చివరిసారిగా తెలంగాణలో భూమి కంపించింది. కాగా 5 కన్నా అధిక తీవ్రతతో దక్షిణ భారతంలో భూమి కంపించడం 55 ఏండ్ల తరువాత అదే మొదటిసారి. భూకంపాలు సంభవించే ప్రాంతాలను, వాటి తీవ్రత దృష్ట్యా జోన్2, జోన్-3, జోన్-4, జోన్-5గా నాలుగు జోన్లుగా విభజించారు. జోన్-5 అత్యంత భూకంప క్రియాశీల ప్రాంతం. అతితక్కువ తీవ్రత కలిగిన ప్రాంతం జోన్-2. ప్రస్తుతం తెలంగాణ అతి తక్కువ స్థాయి భూకంపాలు సంభవించే జోన్-2లో ఉంది. గోదావరి పరివాహక ప్రాంతంలో ఫాల్ట్ జోన్ ఉంది. ఇది భూకంపానికి కారణమవుతుంది. ఫాల్ట్ జోన్ అంటే భూమి అంతర్భాగంలో రెండు బ్లాకులు ఒకదానితో ఒకటి అకాస్మాత్తుగా జారిపోయే ప్రదేశం. ఒక్కోసారి అంతర్భాగంలో సర్దుబాటుల కారణంగా విడుదలయ్యే అపారమైన శక్తి భూకంపాలుగా వస్తుంది. గోదావరి బేసిన్‌లో పలు చోట్ల పగుళ్లు, లోపాటు ఉన్నట్లు భూకంప శాస్త్రవేత్తలు చెబుతున్నారు. ఇదే ఈ ప్రాంతంలో భూకంపాలకు కారణమవుతుందని నిపుణులు అంచనా వేస్తున్నారు.

# మహిళల ఆర్థికాభివృద్ధికి కృషి

మొదటిపేజీ తరువాయి

కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనేదే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. పర్యాటక భవన్‌లో తెలంగాణ ఛాంబర్ ఆఫ్ కామర్స్, ఇండస్ట్రీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్‌ను మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్కతో కలిసి భట్టి విక్రమార్క ప్రారంభించారు.సూక్ష్మ, చిన్నతరహా పరిశ్రమలకు చెందిన ఔత్సాహిక మహిళా పారిశ్రామికవేత్తలు ఏర్పాటు చేసిన స్టాళ్లు పరిశీలించిన భట్టి.. అద్భుతంగా ఉన్నాయని కొనియాడారు. భవిష్యత్తులో అవి మధ్య, భారీ పరిశ్రమలుగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదిగేలా ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తోందన్నారు. గ్రామీణ మహిళల్లోనూ వ్యాపారదక్షత ఉంటుందని.. పర్యావరణానికి హాని కలగకుండా చేసే ఉత్పత్తులను ఆదరించాలని భట్టి కోరారు.

# నిబంధనల ప్రకారం కోడెల పంపిణీ

మొదటిపేజీ తరువాయి

మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వంపై బురదజల్లే రీతిలో కుట్రపూరితంగా దుష్ప్రచారం జరిగిందంటూ, ప్రచారంలో ఉన్న వార్తలను ఖండించారు. గత ప్రభుత్వ హయాంలో వేములవాడ రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి భక్తులు సమర్పించిన కోడెల సంఖ్య పెరుగుతుండటంతో కోడెల నిర్వహణ భారంగా మారి చాలా కోడెలు మరణించిన విషయాన్ని మంత్రి కొండా సురేఖ గుర్తు చేశారు. ఈ క్రమంలో భక్తుల విన్నపాల మేరకు మొక్కుల రూపంలో భక్తులు సమర్పించిన కోడెల నిర్వహణ నిమిత్తం విధివిధానాలను రూపొందించేందుకు ఆరు నెలల క్రితం మే నెలలో సిరిసిల్ల జిల్లా కలెక్టర్ చైర్మన్ గా, వేములవాడ ఆలయ ఈవో కన్వీనర్ గా, పలువురు ఇతర సభ్యులతో ఏర్పాటు చేసిన కమిటి మార్గదర్శకాలను రూపొందించినట్లు మంత్రి సురేఖ స్పష్టం చేశారు. ఈ మేరకు జీవో విడుదల చేసిన విషయాన్ని మంత్రి సురేఖ గుర్తు చేశారు. ఈ మార్గదర్శకాల ప్రకారం పట్టాదారు పాసు పుస్తకం, ఆధార్ కార్డు, ఫోన్ నంబర్, సంబంధిత మండల అగ్రికల్చర్ ఆఫీసర్ ధ్రువీకరణ పత్రం వుంటేనే పంపిణీ చేస్తున్నట్లు మంత్రి సురేఖ గుర్తు చేశారు. ధ్రువీకరణ పత్రాలు నిబంధనలకు అనుగుణంగా వుంటేనే ఒక రైతుకు రెండు కోడెల చొప్పున మాత్రమే ఇస్తున్న విషయాన్ని మంత్రి సురేఖ స్పష్టం చేశారు. అంతేకాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక కోడెల సంరక్షణ కోసం గోశాలలో సిసి ఫ్లోరింగ్, సరిపడా షెడ్లు, తాగునీటి వసతి కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు మంత్రి సురేఖ వివరించారు. మూగజీవాల పై తమ ప్రభుత్వానికున్న శ్రద్ధ అటువంటిది అన్నారు. ఎంతో నిబద్ధతతో గోశాలల నిర్వహణ, గోవుల సంరక్షణను చేపడుతున్న పరిస్థితుల్లో కోడెలను అక్రమంగా విక్రయించారని వచ్చిన వదంతులను మంత్రి కొండా సురేఖ కొట్టి పారేశారు. సాధారణంగా తన వద్దకు వచ్చే దరఖాస్తులను పరిశీలించాలని సంబంధింత అధికారులకు సూచిస్తుంటామని, కోడెల పంపిణీకి సంబంధించి వచ్చిన దరఖాస్తులను అదే విధంగా పంపించామని మంత్రి సురేఖ స్పష్టం చేశారు. దేవస్థానం అధికారులు ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారమే రైతులకు కోడెలను పంపిణీ చేసారని మంత్రి పునరుద్ఘాటించారు. ఇందులో ఎలాంటి అవకతవకలు, అక్రమాలు జరగలేదని మంత్రి కొండా సురేఖ తేల్చి చెప్పారు. వేములవాడ రాజరాజేశ్వర దేవస్థానంలోని ప్రతి కోడెకు శాశ్వతమైన ట్యాగ్ వుంటుందని, అటువంటి ట్యాగ్ లున్న కోడెలు ఎక్కడా పట్టుబడలేదని మంత్రి సురేఖ స్పష్టం చేశారు. ఈ వ్యవహారానికి సంబంధించి నిజానిజాలను వెల్లడిస్తూ నిన్న వేములవాడ రాజరాజేశ్వర స్వామి దేవస్థాన ఈవో స్పష్టతనిచ్చిన విషయాన్ని మంత్రి సురేఖ గుర్తు చేశారు. ప్రభుత్వం హిందువుల మనోభావాలను దెబ్బతీస్తున్నదని అవాస్తవ ప్రచారం చేస్తూ, సమాజంలో అశాంతిని సృష్టించే అసాంఘిక శక్తులను వెలికితీసి, చట్టపరంగా చర్యలు చేపడతామని మంత్రి సురేఖ స్పష్టం చేశారు.


# నిర్మాత దిల్ రాజుకు అత్యున్నత పదవి

హైదరాబాద్,ప్రజాభూమి

తెలుగు ఫిల్మ్ ఇండస్ట్రీ టాప్ నిర్మాత దిల్‌రాజును తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్‌గా ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. రెండేళ్లపాటు ఈ పదవిలో ఆయన కొనసాగుతారు. తెలుగు ఇండస్ట్రీలో భారీ చిత్రాలనే కాదు చిన్న చిత్రాలను నిర్మిస్తూ కొత్త టాలెంట్‌ను ప్రోత్సహిస్తున్నారు దిల్ రాజు. తెలుగు పరిశ్రమలోకి కొత్తగా వచ్చేవాళ్లను మరింతగా ప్రోత్సహించేందుకు దిల్‌రాజు డ్రీమ్స్ పేరుతో కొత్త బ్యానర్‌ను క్రియేట్ చేశారు. ఈ పేరుతో ఓ వెబ్‌సైట్‌ను కూడా లాంచ్ చేయబోతున్నారు. డిస్ట్రిబ్యూటర్‌గా సినిమా ఇండస్ట్రీలో తన కేరీర్‌ను ప్రారంభించిన దిల్‌రాజు అసలు పేలు వెంకటరమణారెడ్డి. ఆయన సినిమా ఇండస్ట్రీతో 35 ఏళ్లకుపైగానే అనుబంధం ఉంది. అచెంలంచెలుగా ఎదిగి శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్ స్థాపించి తొలిసారిగా 2003లో దిల్ అనే సినిమాను నిర్మించారు. ఆ చిత్రం భారీ విజయాన్ని అందుకోవడంతో అప్పటి నుంచి అందరూ ఆయనను దిల్‌రాజు అని పిలవడం మొదలుపెట్టారు. ప్రభుత్వంలోని సినిమాటోగ్రఫీ మంత్రిత్వ శాఖతో కలిసి తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ పనిచేస్తుంది. నాణ్యమైన సినిమాలను ప్రోత్సహించి పరిశ్రమ విస్తరణకు పని చేస్తుంది. చలనచిత్ర పరిశ్రమ సమగ్ర, సమర్థవంతమైన అభివృద్ధిని ప్లాన్ చేయడం, ప్రోత్సహించడం సినిమాలో నైపుణ్యాన్ని ప్రపంచానికి తెలియజేయడే దీనికి ఉన్న ముఖ్య లక్ష్యం. తెలుగు సినిమా పరిశ్రమ నుంచి పాన్ ఇండియా చిత్రాలు భారీగా రూపుదిద్దుకుంటున్న ఈ తరుణంలో దిల్‌రాజ్ నియామకం చిత్ర పరిశ్రమకు మరింత మేలు చేస్తుందని సినీ జనం అంచనా వేస్తున్నారు. నిర్మాతగా అద్భుతాలు చేసిన దిల్‌రాజు ఇప్పుడు తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్‌గా మరింతగా పరిశ్రమకు ఉపయోగపడతారని అంటున్నారు. అందుకే ఆయన నియామకాన్ని టాలీవుడ్ స్వాగతిస్తోంది.

# తెలంగాణ సిగలో మరో మణిహారం

మొదటిపేజీ తరువాయి



దూరంలో ఫ్యూచర్ సిటీని నిర్మిస్తామని ముఖ్యమంత్రి తెలిపారు. మూసీ ప్రక్షాళన చేస్తానంటే బీఆర్ఎస్ నాయకులు వద్దంటున్నారని, కానీ అనుభవం కలిగిన కేసీఆర్ ఈ అంశంపై తన వైఖరిని చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రక్షాళన వద్దంటే బొంద పెడతారని హెచ్చరించారు. బీజేపీ నేతలు కిషన్ రెడ్డి, ఈటల రాజేందర్‌కు తాను ఒక్కటే మాట చెబుతున్నానని, మీరు మారాలని, ఆలోచన చేయాలని సూచించారు. ఆ దొంగల దోస్తీ చేస్తే... ఆ దొంగల మాటలు పట్టుకుంటే మీరు కూడా అలాగే తయారవుతారన్నారు. మీరు దొంగల బండి ఎక్కితే మీపై ఉన్న గౌరవం కూడా పోతుందన్నారు. ఏడాది పాలనలోనే తాము రూ.21 వేల కోట్ల రుణమాఫీ చేశామని, ప్రధాని మోదీ కానీ, కేసీఆర్ కానీ అలా చేశారా? అని ప్రశ్నించారు. తెలంగాణ ఉద్యమంలో నల్గొండ పాత్ర మరువలేనిదన్నారు. తెలంగాణ ఉద్యమంలో ఆత్మబలిదానం చేసుకున్న శ్రీకాంతచారి నల్గొండ జిల్లాకు చెందిన వాడేనన్నారు. నల్గొండలో అడుగుపెట్టినప్పుడు సాయుధ రైతాంగ పోరాటం గుర్తుకువస్తుందన్నారు. నల్గొండలో కృష్ణాజలాలు ప్రవహిస్తే ఫ్లోరైడ్ సమస్య తీరుతుందని ప్రజలు భావించారన్నారు. కాంగ్రెస్ హయాంలో ప్రారంభించిన ప్రాజెక్టులు కేసీఆర్ హయాంలో నిలిచిపోయాయని విమర్శించారు.ఉమ్మడి ఏపీ పాలనలో కంటే కేసీఆర్ పాలనలోనే నల్గొండకు ఎక్కువ అన్యాయం జరిగిందని మండిపడ్డారు. నల్గొండకు కృష్ణా జలాలు తీసుకొచ్చి నేలను సస్యశ్యామలం చేస్తామని హామీ ఇచ్చారు. వరి వేస్తే ఉరేసుకున్నట్లేనని కేసీఆర్ గతంలో అన్నారని, కానీ తాము మాత్రం మద్దతు ధరతో పాటు రూ.500 బోనస్ ఇచ్చామన్నారు. మూడ్రోజుల్లోనే రైతులకు ధాన్యం డబ్బులు చెల్లిస్తున్నట్లు చెప్పారు. అత్యధిక ధాన్యాన్ని ఉత్పత్తి చేసి తెలంగాణ రికార్డ్ సృష్టించిందన్నారు. నల్గొండ జిల్లా భూముల్ని తడిపేందుకు కృష్ణమ్మ బిరబిరా తరలివచ్చే తరుణం ఆసన్నమైంది. 17 ఏళ్ల సుదీర్ఘ నిరీక్షణ తర్వాత.. నార్కట్‌పల్లిలోని బ్రాహ్మణ వెల్లెంల ఉదయ సముద్రం ఎత్తిపోతల పథకం ప్రారంభానికి సిద్ధమైంది. నల్గొండ జిల్లాలోని 4 నియోజకవర్గాల్లో లక్ష ఎకరాలకు సాగునీరందించే ఈ ప్రాజెక్ట్‌ని.. సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా యాదాద్రి థర్మల్ స్టేషన్ లోని 800 మెగా వాట్ల యూనిట్ -2 ను ప్రారంభించి జాతికి అంకితం ఇచ్చారు. ఈ నేపథ్యంలో అక్కడి ఫోటో ప్రదర్శనను తిలకించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం రేవంత్ భట్టి విక్రమార్క, శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, దామోదర రాజనర్సింహ, ఎంపీ రఘువీర్ రెడ్డి, విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. నల్గొండ, నకిరేకల్, మునుగోడు, తుంగతుర్తి నియోజకవర్గాల్లోని లక్ష ఎకరాలకు సాగు నీరందించడమే కాదు.. 107 గ్రామాలకు తాగునీరందించే ఈ ప్రాజెక్ట్‌కి.. ఇప్పటికే ట్రయల్ రన్ పూర్తయింది. 2 మోటార్ల ద్వారా రిజర్వాయర్‌లో 70 శాతం నీటిని నింపారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రాజెక్ట్‌ని ప్రారంభించడంతో పాటు రిజర్వాయర్ దగ్గర ప్రత్యేక పూజలు చేశారు. అదేవిధంగా 500 కోట్ల వ్యయంతో కాలువ పనులు, మిగిలిన పెండింగ్ పనులు పూర్తి చేయనున్నట్లు.. ఇప్పటికే మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. నల్గొండ శివారులోని పానగల్‌లో ఉన్న ఉదయసముద్రం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నుంచి.. 0.3 టీఎంసీల సామర్థ్యంతో ఉన్న బ్రాహ్మణవెల్లెం రిజర్వాయర్‌లో నీటిని నింపుతారు. పానగల్ నుంచి 7 కిలోమీటర్ల ఓపెన్ కాలువ, కట్టంగూరు మండలంలోని పిట్టంపల్లి దగ్గరున్న సొరంగ మార్గం నుంచి నీటిని తరలిస్తారు. బ్రాహ్మణ వెల్లెంల ప్రాజెక్ట్ నుంచి కుడి, ఎడమ కాలువలు తవ్వి.. నల్గొండ, మునుగోడు, నకిరేకల్, తుంగతుర్తి నియోజకవర్గాల్లో.. లక్ష ఎకరాలకు సాగు నీరు అందిస్తారు. సుమారు 7 వందల కోట్ల అంచనా వ్యయంలో.. దాదాపు 484 కోట్లు ప్రాజెక్ట్ నిర్మాణానికి, మిగిలిన మొత్తాన్ని భూసేకరణకు కేటాయించారు.

# స్కూల్ బాత్‌రూంలలటో యాసిడ్

హైదరాబాద్,ప్రజాభూమి

హైదరాబాద్ నగరంలోని చింతల్‌లో ఉన్న శ్రీ చైతన్య పాఠశాలలో విద్యార్థులు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. మూడో అంతస్తులో ఉన్న బాత్‌రూంలో కిందపడిన యాసిడ్ బాటిల్ ఘాటు వాసన రావడంతో విద్యార్థులు రక్తపు వాంతులు చేసుకున్నారు. తల్లిదండ్రులకు తెలియకుండా విద్యార్థులను స్కూల్ యాజమాన్యం ఆసుపత్రికి తరలించి చికిత్స అందించింది. సకాలంలో స్పందించి వైద్యం అందించడంతో విద్యార్థులు ప్రాణాలతో బయటపడ్డారు. ఈ విషయం విద్యార్థుల తల్లిదండ్రులకు తెలియడంతో పాఠశాల ముందు వారు ఆందోళనకు దిగారు. ఈ ఘటనతో హుటాహుటిన పాఠశాలలో ఉన్న విద్యార్థులను శ్రీ చైతన్య యాజమాన్యం ఇంటికి పంపించింది. 40 నుంచి 50 మంది విద్యార్థులు అస్వస్థతకు గురైనట్లు వైద్యులు తెలిపారు. ప్రస్తుతానికి పల్స్ ఆసుపత్రిలో కొందరు విద్యార్థులు చికిత్స పొందుతున్నారు. మరికొంద మంది విద్యార్థులను ప్రాణాధార ఆసుపత్రికి తీసుకెళ్లి చికిత్స అందిస్తున్నారు. పాఠశాల ముందు ఏబీవీపీ విద్యార్థి సంఘాల నేతలు ఆందోళనకు దిగారు.విద్యార్థులు తెలిపిన వివరాల ప్రకారం, కుత్బుల్లాపూర్‌లోని చింతల్ శ్రీ చైతన్య పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు ఉదయం 10.30 గంటల ప్రాంతంలో తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. పాఠశాల భవనం మూడో అంతస్తులో 7,8 తరగతుల విద్యార్థులు తరగతి గదిలో చదువుకుంటున్నారు. అదే సమయంలో బాత్ రూం శుభ్రం చేసేందుకు వాడే యాసిడ్ బాటిల్‌తో క్లాస్ రూమ్ గోడలు శుభ్రం చేయడంతో ఘాటైన వాసనలు చెలరేగి, శ్వాస తీసుకోవడం ఇబ్బందిగా మారింది. దాదాపు 40 మంది విద్యార్థులు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. ఘాటైన వాసన తట్టుకోలేక కొందరు విద్యార్థులు రక్తంతో వాంతులు చేసుకున్నారు.తల్లిదండ్రులకు కనీస సమాచారం ఇవ్వకుండా విద్యార్థులను పాఠశాల యాజమాన్యం ఆసుపత్రికి తరలించారు. కొందరు తీవ్ర అస్వస్థతకు గురవ్వడంతో ఐసీయూలో చికిత్స పొందుతున్నారు. మధ్యాహ్నం 2 గంటల ప్రాంతంలో విషయం తెలుసుకున్న విద్యార్థుల తల్లిదండ్రులు, తమ పిల్లలకు ఇంత ఇబ్బంది కలుగుతున్నా, కనీసం సమాచారం ఇవ్వకపోగా జరిగిన విషయాన్ని దాచిపెట్టి ప్రిన్సిపల్ ఏం కాలేదన్నట్లుగా వ్యవహరిస్తున్నారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పాఠశాల సమయం ముగియక ముందే పిల్లలను ఇంటికి పంపించడంతో కొందరు తల్లిదండ్రులు ఏం జరిగిందో తెలియక అయోమయంలోకి వెళ్లిపోయారు. సాయంత్రం వరకు కొందరు విద్యార్థులు చికిత్స తీసుకొని, ప్రాణాపాయం లేదని వైద్యులు తెలపడంతో విద్యార్థుల తల్లిదండ్రులు ఊపిరి పీల్చుకున్నారు.

# తెలంగాణ తల్లి విగ్రహ ఏర్పాటుపై వివాదం

## - హైకోర్టును ఆశ్రయించిన జూలూరి గౌరీశంకర్

హైదరాబాద్,ప్రజాభూమి



తెలంగాణ తల్లి విగ్రహ వివాదం ముదురుతూనే ఉంది. బతుకమ్మ లేకుండా తెలంగాణ తల్లి విగ్రహాన్ని రూపొందించిన కాంగ్రెస్ ప్రభుత్వంపై మేధావులు గళం విప్పుతున్నారు. రేవంత్ రెడ్డి చర్యను తీవ్రంగా ఖండిస్తున్నారు. నూతన తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటుపై ప్రముఖ రచయిత జూలూరి గౌరీ శంకర్ హైకోర్టును ఆశ్రయించారు. డిసెంబర్ 9న సచివాలయం వద్ద తెలంగాణ తల్లి విగ్రహ ప్రతిష్టను ఆపాలని పిటిషన్ దాఖలు చేశారు. తెలంగాణ తల్లి విగ్రహంలో మార్పులను తెలంగాణ ప్రజలు, మేధావులు, రచయితలు,కవులు, కళాకారులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. విగ్రహంలో మార్పులు అంటే తెలంగాణ అస్తిత్వం జరుగుతున్న దాడిగా తెలంగాణ సమాజం భావిస్తుంది.

# మీ పోరాటానికి అండగా ఉంటాం

హైదరాబాద్,ప్రజాభూమి

వికారాబాద్ జిల్లాలోని లగచర్ల భూసేకరణ బాధితులు భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ని తెలంగాణ భవన్లో కలిసి, తాము ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. తనను కలిసిన ఫార్మా సిటీ భూ సేకరణ బాధితుల యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ పోరాటంలో వారికి అండగా ఉంటామని కేటీఆర్ భరోసా ఇచ్చారు. ప్రభుత్వం వేధింపులను మానుకొని బాధితుల డిమాండ్లను పరిష్కరించాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. లగచర్లలో భూసేకరణ రద్దు అయ్యేదాకా తమ పార్టీ ప్రజల పక్షాన నిలబడుతుందని, ఈ పోరాటం కొనసాగుతుందని కేటీఆర్ వారికి స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం గిరిజన భూసేకరణ బాధితులపై అన్యాయంగా పెట్టిన కేసులన్నింటినీ భేషరతుగా వెనక్కి తీసుకోవాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. పోలీసుల ద్వారా బాధిత కుటుంబాలను వేధించడం మానుకోవాలన్నారు. ప్రజలకు అండగా ఉండాల్సిన రాష్ట్ర ప్రభుత్వం ఇలా చేయడం తగదన్నారు. వికారాబాద్ జిల్లా ఎస్పీకి ఫోన్ చేసిన మాట్లాడిన కేటీఆర్, బాధితులపై పెట్టిన అక్రమ కేసుల పేరుతో పోలీసు వేధింపులను నిలిపివేయాలని కోరారు.అసెంబ్లీ సమావేశాల్లో లగచర్ల భూ సేకరణ బాధితుల డిమాండ్లను లేవనెత్తుతామని కేటీఆర్ తెలిపారు. భూముల కోసం న్యాయమైన పోరాటం చేస్తున్న బాధితులపై అక్రమ కేసులు పెట్టడం దారుణమన్నారు. గిరిజనులు, పేద రైతుల హక్కుల పరిరక్షణ కోసం బీఆర్ఎస్ బాధితుల తరఫున నిలబడుతుందని స్పష్టం చేశారు. లగచర్ల బాధితులు చేసిన పోరాటంకు తలవంచి ప్రభుత్వం దిగి వచ్చిందని, నోటిఫికేషన్ రద్దు చేసుకుందన్నారు. కానీ మరోసారి అవే భూములను పారిశ్రామిక కారిడార్ పేరుతో సేకరించడం మానుకోవాలని, నోటిఫికేషన్‌ను పూర్తిగా రద్దు చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. ప్రజల అభ్యర్థనల మేరకు ప్రభుత్వం ఇకనైనా నోటిఫికేషన్‌ను ఉపసంహరించుకోవాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం గిరిజన భూములను వదిలి, సీఎం రేవంత్ రెడ్డి కుటుంబానికి చెందిన వెల్దండలో ఉన్న 500 ఎకరాల భూములను సేకరించి ఫార్మా పరిశ్రమల కోసం ఉపయోగించాలని కేటీఆర్ సూచించారు. గిరిజనుల భూములు గుంజుకోవడం రేవంత్ రెడ్డి సర్కార్ దుర్మార్గానికి నిదర్శనమని మండిపడ్డారు. జైల్లో ఉన్న బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే నరేందర్ రెడ్డి వంటి వారి తరఫున, అక్రమంగా కేసులతో జైల్లో ఉన్న బాధితుల తరఫున, న్యాయపోరాటానికి బీఆర్ఎస్ అండగా ఉంటుందని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం లగచర్లలో ఫార్మాసిటీ కోసం భూముల సేకరణ మొదలుపెట్టింది. ఈ క్రమంలో లగచర్లకు వచ్చిన వికారాబాద్ జిల్లా కలెక్టర్, పోలీస్ ఉన్నతాధికారులపై ప్లాన్ ప్రకారం దాడి జరిగింది. వారి వాహనాలపై రాళ్లతో దాడి చేసి అద్దాలు ధ్వంసం చేశారు. ఈ క్రమంలో కేసు నమోదు చేసిన పోలీసులు మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డిని, మరికొందర్ని అరెస్ట్ చేసి దర్యాప్తు చేపట్టింది. నిందితులు సంగారెడ్డి జైలులో ఉన్నారు. రైతులు ధర్నాలు, ఆందోళన చేయడంతో వెనక్కి తగ్గిన ప్రభుత్వం ఫార్మా సిటీ నోటిఫికేషన్ రద్దు చేసింది. అక్కడ ఇండస్ట్రీయల్ కారిడార్ వస్తుందని, ఫార్మా సిటీ కాదని మరో కొత్త నోటిఫికేషన్ ఇవ్వడంతో రైతుల పరిస్థితి మళ్లీ మొదటికొచ్చింది.

# అప్పులు చేసి రాష్ట్రాన్ని నడిపిస్తున్నారు

హైదరాబాద్,ప్రజాభూమి



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ మాయల ఫకీర్‌లా రాష్ట్ర ప్రజల జీవితాలతో ఆడుకుంటున్నారని, ఆయన నాటకాలు ఇక చెల్లవని బీజేపీ జాతీయ అధ్యక్షుడు, కేంద్ర కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి జేపీ నాడ్డా అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఒకసారి ఓటమి పాలైతే మళ్లి అధికారంలోకి వచ్చే సమస్యేలేదని, తమిళనాడు, బీహార్, యూపీ తరహాలో తెలంగాణలోనూ అదే జర గబోతోందని, రాష్ట్రంలో వచ్చేది బీజేపీ ప్రభుత్వమేనని ఆయన చెప్పారు.బీహార్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల్లో అధికారం కోల్పోయి 30 ఏళ్లు దాటిందని, ఆ రాష్ట్రాల్లో కనీసం ప్రతిపక్ష హోదా కూడా ఆ పార్టీ దక్కించుకోలేకపోతోందన్నారు. హైదరాబాద్‌లోని సరూర్‌నగర్ స్టేడీయంలో కాంగ్రెస్ ఏడాది పాలనపై 6 అబద్దాలు 66 మోసాల పేరుతో బీజేపీ నిర్వహించిన బహిరంగసభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలేవి నెరవేర్చలేదని, పేద ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని దుయ్యబట్టారు.

అధికారంలోకి వచ్చాక ప్రతీ మహిళకు రూ.2500 ఇస్తామన్న రేవంత్ హామీ నీటి మూట లాగే మిగిలిపోయిందని, ఉద్యోగాల భర్తీ ఊసేలేదని, పేదలు, మహిళలు, రైతులకు వ్యతిరేకంగా రేవంత్ ప్రభుత్వం పాలన సాగిస్తోందని ఆరోపించారు. ఆటో డ్రైవర్లకు ఇస్తానన్న 12వేలు ఏమయ్యాయని నిలదీశారు. రైతు రుణమాఫీని పూర్తిస్థాయిలో ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నించారు.తెలంగాణ రాష్ట్రాన్ని పీకల్లోతు అప్పుల్లోకి నెట్టారని, చేసిన అప్పులతో తెలంగాణను అథోగతి పాలు చేసేందుకు రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఆరోపించారు. రేవంత్ పాలనలో అన్ని వర్గాలు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని , వారందరికీ బీజేపీ అండగా ఉంటుందన్నారు.తెలంగాణ రాష్ట్రానికి ప్రధాని నరేంద్ర మోదీ అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నారని, పన్నుల కింద తెలంగాణకు లక్షా 60వేల కోట్లను విడుదల చేశారని గుర్తు చేశారు. తెలంగాణకు మూడు వందేభారత్ రైళ్లను మంజూరు చేశారని, జాతీయ రహదారుల కింద 5 భారత్ మాల ప్రాజెక్టులను రాష్ట్రానికి ఇచ్చారని ఆయన చెప్పారు. %ప్రాంతీయ పార్టీల సహకారంతోనే కాంగ్రెస్ గెలుస్తూ ఉంటుందని, చివరకు ఆపార్టీలనే భస్మం చేస్తుందని హెచ్చరించారు. రానున్న రోజుల్లో ప్రజా సమస్యలపై పోరాటాలు చేసి తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రాబోతోందన్నారు. బీజేపీ ఫ్యూచర్ ఆఫ్ ది తెలంగాణ అని అభివర్ణించారు. తెలంగాణలో ఎప్పుడు ఎన్నికలు జరిగినా అధికారం బీజేపీదేనని స్పష్టం చేశారు.

## కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దెదించి బీజేపీ జెండా ఎగురవేస్తాం : కిషన్‌రెడ్డి

బీఆర్ఎస్ - కాంగ్రెస్ పార్టీలవి ఒకే డీఎన్ఏ అని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో తెలంగాణ ప్రజలకు మేలు జరగలేదని, ప్రస్తుత కాంగ్రెస్ పాలనలోనూ అదే జరుగుతోందని కిషన్‌రెడ్డి మండిపడ్డారు. ఆ రెండు పార్టీలు ఒకే తాను ముక్కలని పాలనలో కేసీఆర్-రేవంత్‌రెడ్డి కవలపిల్లల్లాంటివారని అన్నారు. డిసెంబరు 9న సోనియా జన్మదినం సందర్భంగా రైతు రుణమాఫీ చేస్తామని, పెన్షన్లు రూ.2000 నుంచి రూ.4 వేలు చేస్తామని పలు హామీలిచ్చి.. ఒక్క హామీని కూడా అమలు చేయలేదని దుయ్యబట్టారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 12 నెలలు గడిచినా ఒక్క కొత్త రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని మండిపడ్డారు.తెలంగాణ ఉద్యమకారులు, మేధావులు, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా రాష్ట్రంలో నిజమైన మార్పు రావాలంటే భారతీయ జనతా పార్టీతోనే సాధ్యమవుతుందని తేల్చి చెప్పారు. రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ మరింత బలపడాలని ప్రజలు కోరుకుంటున్నారని చెప్పారు.కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యాలపై ఉద్యమ శంఖారావం పూరించామని, ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దెదించి బిజెపి జెండా ఎగురవేసేంత వరకు పోరాటం చేస్తామని ప్రకటించారు. తెలంగాణ ప్రజల సమస్యల పరిష్కారం కోసం, అభివృద్ధి కోసం, ఉద్యమకారుల ఆకాంక్షల కోసం బిజెపి అంకితభావంతో పనిచేస్తుందని హామీ ఇచ్చారు.

ప్రజాభూమి

# చేనేత కార్మికుల ఉపాధికి ప్రత్యేక కార్యాచరణ

### - సిరిసిల్ల ప్రజాపాలన ప్రజా విజయోత్సవంలో ఎమ్మెల్యే కవ్వంపల్లి

ప్రజాభూమి ప్రతినిధి తిమ్మాపూర్



చేనేత కార్మికులకు ఉపాధి కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కార్యచరణ ప్రణాళిక రూపొందించిందని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. సిరిసిల్ల జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో చేనేత జౌళి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజాపాలన ప్రజా విజయోత్సవాల కార్యక్రమంలో ఆయన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్,చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ నేతన్నలందరికీ పని కల్పించాలన్నదే ప్రభుత్వ ఉద్దేశ మని, అందుకే వారికి పని కల్పించేందుకు ప్రత్యేక ఆర్డర్లు ఇస్తున్నదన్నారు. అందులో భాగంగానే మహిళా సంఘాలకు చీరలు అందించే ఆర్డర్ ను కూడా నేతన్నలకు ఇస్తున్నదని ఆయన తెలిపారు. భవిష్యత్తులో చేనేత కార్మికుల చేతినిండా పని కల్పించడం జరుగుతుంద న్నారు. గత ప్రభుత్వం అనుసరించిన విధానాల వల్ల చేనేత రంగం సంక్షోభంలోకి కూరుపోయిందని, ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం చేనేత రంగానికి గత వైభవాన్ని తీసుకు వచ్చే ప్రయత్నం చేస్తున్నదని ఎమ్మెల్యే సత్యనారాయణ తెలిపారు.





**ఎస్పీ కార్యాలయంలో...**

రాజన్న సిరిసిల్ల జిల్లా సూపరింటెండెంట్ అఫ్ పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్ ఆధ్వర్యంలో జరిగిన తెలంగాణ ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన పోలీస్ డే వేడుకల్లో మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయుధాల ప్రదర్శనను తిలకించి ఆయుధాన్ని పరీక్షించారు.

**పెట్రోల్ బంక్ ప్రారంభోత్సవంలో...**

రాజన్నసిరిసిల్ల జిల్లా కేంద్రంలో కలెక్టర్ సందీప్ కుమార్ ఆధ్వర్యంలో ఇండియన్ ఆయిల్ కార్పొరేష న్ సహకారంతో 4 కోట్ల రూపాయలతో దివ్యంగులు, ట్రాన్స్ జెండర్లు, మహిళలకు స్వయం ఉపాధి కల్పించడానికి ఏర్పాటు చేసిన పెట్రోల్ బంక్ ప్రారంభ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ తో కలిసి మానకొండూర్ ఎమ్మెల్యే సత్యనారాయణ పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్, సిరిసిల్ల పట్టణ మున్సిపల్ చైర్ పర్సన్ కళా చక్రపాణి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ స్వరూప, చేనేత జౌళి శాఖ అధికారులు, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## వాహనాలకు నంబర్ ప్లేట్ తొలగించిన, ఏర్పడకుండా సగం నంబర్లు తొలగించిన కేసులు తప్పవు

### - సిరిసిల్ల రూరల్ సి.ఐ మొగిలి

ప్రజాభూమి ప్రతినిధి ముస్తాబాద్



వాహనాలకు నంబర్లు తొలగించిన,ఏర్పడకుండా మార్ఫింగ్ చేసిన చట్ట రీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ముస్తాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో వాహనాల తనిఖీ సమయంలో నంబర్ ప్లేట్ కనపడకుండా తొలగించబడిన వాహనదారునిపై చీటింగ్ కేసు నమోదు చేయడం జరిగిందని సి.ఐ మొగిలి తెలిపారు.శుక్రవారం రోజున ఉదయం ఆరుగంటలకు ముస్తాబాద్ ఎస్.ఐ తన సిబ్బందితో వాహనాల తనిఖీ చేస్తుండగా మహేంద్ర బొలెరో వాహనం యొక్క నెంబర్ ప్లేట్ ను ఏర్పడకుంగా రెండు అక్షరాలను తీసేసి వాహనం వస్తుండగా పోలీస్ వారు అట్టి వాహనంను ఆపగా బొలెరో డ్రైవర్ పోలీస్ వారిని చూసి కొంచం దూరంలో ఆపి వాహనంను అక్కడే వదిలి పెట్టి పారిపోగా ఎస్.ఐ అట్టి వాహనం తనిఖీ చేసి సెజ్ చేయగా,వాహన నెంబర్ ప్లేట్ ను ఏర్పడకుండా అక్షరాలు తీసేసి నడుపుతు పారిపోయిన డ్రైవర్ పై చీటింగ్ కేసు నమోదు చేసి విచారిస్తున్నాము అని తెలిపారు.వాహనదారులు జిల్లాలో నెంబర్ లేకుండా కానీ నంబర్ ప్లేట్ ఏర్పడకుండా ఏదైనా అడ్డుపెట్టిన, సగం నంబర్లు తొలగించి వాహనం నడిపితే చీటింగ్ కెసులు నమోదు చేయడం జరుగుతుందని సిరిసిల్ల రూరల్ సి.ఐ మొగిలి ఒక ప్రకటనలో తెలిపారు.

## యువజన కాంగ్రెస్ విభాగంలో గెలిచినా నాయకులను సన్మానించిన అధ్యక్షుడు ఏళ్ల బాల్ రెడ్డి



ప్రజాభూమి ప్రతినిధి ముస్తాబాద్

ఆగస్టు, సెప్టెంబర్ నెలలో జరిగిన యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో నిలిచి గెలిచిన అభ్యర్థులను మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు ఏళ్ల బాల్ రెడ్డి సన్మానించారు.జిల్లా ప్రధాన కార్యదర్శిగా గూడెం గ్రామానికి చెందిన బొప్ప దామోదర్ మరియు ముస్తాబాద్ పట్టణానికి చెందిన తాళ్ల విజయ్ రెడ్డి అలాగే ముస్తాబాద్ మండల అధ్యక్షుడిగా రంజాన్ నరేష్ అత్యధిక మెజారిటీలతో గెలవడం చాలా సంతోషకరమన్నారు.యువజన కాంగ్రెస్ విభాగంలో మరింత కష్టపడుతూ ప్రభుత్వ అమలు చేసే పథకాలను ప్రజల్లో తీసుకెళ్లి ప్రతిపక్షాన్ని అడ్డుకోవాలి అని అన్నారు. ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ మా విజయానికి కృషి చేసిన ప్రతి ఒక్క కార్యకర్తకు నాయకులకు ధన్యవాదాలు ఇకపై మరింత కష్టపడి పార్టీ బలోపేతాని కృషి చేస్తాం అన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణి,సీఎం కప్ పోటీలు ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్న మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఏళ్ల బాల్ రెడ్డి





ప్రజాభూమి ప్రతినిధి ముస్తాబాద్

ముస్తాబాద్ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సీఎం ఆర్ ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఏళ్ల బాల్ రెడ్డి. అనంతరం సీఎం కప్ పోటీల ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్నారు .ఈ సందర్భంగా మాట్లాడుతూ గత పది సంవత్సరాల విధ్వంసానికి తెర తీసి ప్రజా పాలనకు ప్రజలు పట్టం కట్టి సంవత్సర కాలం పూర్తయిన సంద ర్భంగా రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వ పండగ వాతావరణం నెలకొన్నది అన్నారు రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో సంవత్సరకాల ఉత్సవాలు ఘనంగా జరుగు తున్నాయని,నిరుద్యోగులు ఉద్యోగులు,విద్యార్థులు సకల జనులు రైతులు ఆనందోత్సవాలతో నెంబర్ వన్ రైజింగ్ తెలంగాణ అంటూ ఉత్సవాలు జరుపుకుంటున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు గజ్జల రాజు,మండల ఎంపీడీవో అధికారి బిరయ్య,గ్రామ పంచాయతీ కార్యదర్శి రమేష్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు,మరియు యువజన కాంగ్రెస్ నాయకులు వివిధ గ్రామ శాఖ అధ్యక్షులు నాయకులు పాల్గొన్నారు.



## వేములవాడ రూరల్ మండలాల్లో భారీ వర్షం



ప్రజాభూమి ప్రతినిధి వేములవాడ రూరల్



రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ మండలాలు తడిసి ముద్దయితున్న పరిస్థితి నెలకొంది ఒకవైపు వాతావరణ శాఖ వర్షాలు ఉన్నాయని హెచ్చరికలు సైతం జారీ చేశాయి వేములవాడ రూరల్ మండలం చెక్కపల్లి లో అతి భారీ వర్షం నెలకొంది ఇంట్లో నుండి అడుగు బయట పెట్టాలంటేనే జంకుతున్న పరిస్థితులు నెలకొన్నాయి మరోవైపు రైతులు సైతం దాన్యం నాని పోవడంతో కొంత ఇబ్బందులు పడుతున్నారు

## బీ ఆర్ ఎస్ పార్టీ మండలద్యక్షుడి పరామర్శ

ప్రజాభూమి ప్రతినిధి తిమ్మాపూర్



ఇటీవల మృతి చెందిన మొగిలిపాలెం గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమకారులు శ్రీ "శే "దికొండ రామకృష్ణ గారి కుటుంబాన్ని పరామర్శించి అనంతరం 5000/- రూపాయలు ఆర్థిక సహాయం చేసినా.బీ ఆర్ ఎస్ పార్టీ తిమ్మాపూర్ మండల అధ్యక్షులు రావుల రమేష్ మరియు పెట్టెం రమేష్ 2000/-రూపాయలు శనివారం రోజున ఆర్థిక సహాయం చేసినారు ఈ కార్యక్రమంలో వ%శీ%గల శ్రీనివాస రెడ్డి గ్రామ బీ ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కొమ్మెర వెంకటరెడ్డి, సాయిల్లకొమురయ్య ,చిన్నబోయిన లింగయ్య, ముక్క రవి, కొమ్ము సంపత్, సముద్రాల మల్లేష్,శ్రీమంతుల చేద్రశేఖర్ మేకల సునీల్, కాషాబోయిన ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సుడిగాలి పర్యటన

### - శంకరపట్నం మండలంలో ఎమ్మెల్యే సుడిగాలి పర్యటన
### - మృతుల కుటుంబాల పరామర్శ




ప్రజాభూమి ప్రతినిధి తిమ్మాపూర్

మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ శనివారం శంకరపట్నం మండలంలో సుడిగాలి పర్యటన జరిపారు. మండలంలోని వివిధ గ్రామాల్లో ఇటీవల మరణించిన వారి కుటుంబాలను ఆయన పరామర్శించారు. కేశవపట్నంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు సయ్యద్ ఆరీఫ్, లింగాపూర్లో గూడ మల్లారెడ్డి, మెట్ పల్లిలో దర్శనాల భూమయ్య, తాడికల్ లో రాజ్ మహ్మద్ వివిధ కారణాలతో మరణించగా, వారి కుటుంబాలను ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి పరామర్శించి అందుకు గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. మృతిపట్ల వారి కుటుంబాలకు ఆయన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.ఈ పరామర్శల కార్యక్రమాల్లో ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సభ్యుడు బత్తిని శ్రీనివాస్ గౌడ్, శంకరపట్నం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గోపగోని బస్వయ్య గౌడ్, పార్టీ నాయకులు షారుఖ్, అజయ్, ఇసామొద్దీన్, తడిసిన నారాయణ రెడ్డి, గొట్టె మధు, కవ్వ శ్రీనివాస్ రెడ్డి, బండారి తిరుపతి,కొమురెల్లి, నారాయణ, బి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## నేషనల్ ట్రాన్స్ ప్లాంట్స్ గేమ్స్ ముంబైలో గాగిల్లాపూర్ యువకుడికి సిల్వర్ మెడల్




(ప్రజాభూమి బెజ్జంకి)

నర్మద ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన నేషనల్ ట్రాన్స్ ప్లాంట్స్ గేమ్స్ పోటీలలో తెలంగాణ రాష్ట్రంలో కిడ్నీ బాధితులైన సభ్యులు ఏర్పాటు చేసిన చేయూత ఫౌండేషన్ ఫర్ ఆర్గాన్ ట్రాన్స్ ప్లాంట్ ప్రతినిధులు ప్రతిభ కనబరిచారు.శనివారం ముంబైలో జరిగిన ఈ పోటీల్లో కిడ్నీ మార్పిడి చేయించుకున్న బెజ్జంకి మండలం గాగిల్లాపూర్ గ్రామానికి చెందిన కట్కొజ్వల సంతోష్ చారి పిక్ బాల్ పోటీల్లో విశేష ప్రతిభను ప్రదర్శించి సిల్వర్ మెడల్ గెలుచుకున్నారు.కట్కొజ్వల సంతోష్ చారి విజయం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.యువకుడి ప్రతిభను ప్రశంసిస్తూ గ్రామ యువకులు అభినందనలు తెలిపారు.

## అనారోగ్యంతో వ్యక్తి మృతి

(ప్రజాభూమి బెజ్జంకి)



అనారోగ్యంతో వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల కేంద్రంలో చోటు చేసుకుంది.బెజ్జంకి ఎస్సై జె.కృష్ణారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం ఇల్లంత కుంట మండలం రేపాక గ్రామానికి చెందిన ప్రభాకర్ 55 సంవత్సరాలు బెజ్జంకి మండల కేంద్రంలో మెకానిక్‌గా పనిచేసే ప్రభాకర్, స్థానికంగా నివసిస్తున్నాడు.మూడు రోజుల క్రితం అతని భార్య రమాదేవి వివాహాది కార్యక్రమాల కోసం బయటకు వెళ్లగా,ప్రభాకర్ ఒంటరిగా ఇంట్లో ఉంటున్నా డు.శనివారం ఉదయం రమాదేవి తిరిగి ఇంటికి చేరుకోగా,ప్రభాకర్ మంచంపై మృతి చెందిన స్థితిలో కనిపించాడు.తక్షణమే రమాదేవి బెజ్జంకి పోలీసులకు సమాచారం అందించగా,పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. పోస్టుమార్టం నిమిత్తం శవాన్ని కరీంనగర్ హాస్పిటల్‌కు తరలించారు.మృతుని భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

# ప్రధాని మోదీని హత్య చేస్తామని బెదిరింపులు



## - అప్రమత్తమైన పోలీసులు.. దర్యాప్తు ముమ్మరం

న్యూఢిల్లీ, ప్రజాభూమి

ప్రధాని నరేంద్ర మోదీని హత్య చేస్తామని ఒక బెదిరింపు సందేశం వాట్సాప్ ద్వారా ముంబై పోలీసులకు శనివారం అందింది. ట్రాఫిక్ పోలీస్ హెల్ప్ లైన్ కు పంపిన ఆ మెసేజ్ లో మోదీని లక్ష్యంగా చేసుకుని ఇద్దరు ఐఎస్ ఐ ఏజెంట్లు బాంబు పేలుళ్లకు కుట్ర పన్నినట్లు పేర్కొన్నారు. ఒక సీనియర్ రాజకీయ నాయకుడిని చంపేస్తామని ముంబై పోలీసులకు రెండు వారాల క్రితం కూడా ఒక మెసేజ్ వచ్చింది.ప్రధాని మోదీని హత్య చేస్తామని బెదిరిస్తూ సందేశం వచ్చిన నంబర్ రాజస్థాన్ లోని అజ్మీర్ లో ఉన్నట్లు గుర్తించామని, దుండగుడిని పట్టుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నామని పోలీసులు తెలిపారు. ప్రధాని మోదీ ని హత్య చేస్తామని బెదిరిస్తూ సందేశం పంపిన వ్యక్తి మానసిక రోగి అయి ఉండవచ్చని, లేదా మద్యం మత్తులో ఉండవచ్చని దర్యాప్తు అధికారులు అనుమానిస్తున్నారు. భారతీయ న్యాయ సంహితలోని సంబంధిత సెక్షన్ల కింద ఎఫ్ఐఆర్ కూడా నమోదైంది. పీఎం మోదీ ని హత్య చేస్తామని గతంలో ముంబై పోలీసులకు బెదిరింపు సందేశం వచ్చింది. గతవారం ముంబై పోలీసులకు ఒక అజ్ఞాత కాల్ వచ్చింది. ప్రధాని మోదీని చంపేయనున్నట్లు ఆ కాల్ చేసిన మహిళ హెచ్చరించింది. అనంతరం, ఆ 34 ఏళ్ల మహిళను పోలీసులు అదుపులోకి తీసుకుని, ఆమె నేపథ్యాన్ని పరిశీలిస్తున్నారు. గత బుధవారం ఉదయం 9.13 గంటలకు ముంబై మెయిన్ పోలీస్ కంట్రోల్ రూమ్ కు ఓ మహిళ ఫోన్ చేసి పీఎం మోదీని చంపేందుకు కుట్ర పన్నారని, అందుకు ఆయుధం సిద్ధంగా ఉందని చెప్పినట్లు పోలీసులు తెలిపారు.

# ఆరు గ్యారంటీల అమలు కోసం ఉద్యమిస్తాం

- ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చే బాధ్యత ప్రభుత్వానిదే
- సభ్యత్వాల నమోదు చేపట్టాలి
- సిపిఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి



ప్రజాభూమి ప్రతినిధి , గన్నేరువరం

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన అన్ని హామీలను తక్షణమే అమలు చేయాలని , హామీల అమలు కోసం పోరాటాలకు సిద్ధం కావాలని సీపీఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి సీపీఐ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈసందర్భంగా శనివారం గన్నేరువరం మండల కేంద్రంలో జరిగిన సీపీఐ ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మర్రి వెంకటస్వామి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన 6 గ్యారంటీలకు ఒకటి, రెండు మాత్రమే అమలు జరుగుతున్నాయని, అన్ని హామీలను అమలు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది అన్నారు. పార్టీ సభ్యత్వాన్ని నూతన గ్రామాలకు విస్తరించాలని, ఈ నెల 26 న సిపిఐ ఆవిర్భవించి వంద సంవత్సరాలు అవుతున్న సందర్భంగా శత జయంతి ఉత్సవాలను గ్రామ గ్రామా ఘనంగా నిర్వహించాలని అన్నారు.ఈ కార్యక్రమం లో కాంతాల అంజిరెడ్డి,చొక్కల్ల శ్రీశైలం, బోనగిరి మహేందర్, వివిధ గ్రామాల నాయకులు కూన కిష్టయ్య, మల్లయ్య ,బోయిని మల్లయ్య ,గాజుల లక్ష్మణ్ , నాగయ్య ,ప్రవీణ్ , శ్రీనివాస్, ఎండీ నయీమ్, రాపోల్ రాజమల్లు, బోయిని తిరుపతి ,సంబు తిరుపతి, మోలుగురి ఆంజనేయులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషిచేయాలి

- ప్రతి ఒక్కరూ తల్లితండ్రుల పేరు మీద మొక్కలు నాటాలి



ప్రజాభూమి ప్రతినిధి , గన్నేరువరం

గన్నేరువరం మండల పరిధిలోని చాకలివాని పల్లి గ్రామంలో శనివారం నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో "ఏక్ పెడ్ మా కె నామ్" కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు చేతన్ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు రేపాక బాబు మాట్లాడుతూ మొక్కలు నాటడంతో మనిషి జీవనానికిచ ఎంతో తోడ్పడుతాయని, ప్రతి ఒక్కరూ వాళ్ళ తల్లిదండ్రుల పేర్ల మీద , వాళ్లకు ఇష్టమైన వ్యక్తుల పేర్ల మీద మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని చెట్లు పర్యావరణ కాలుష్యంనుండిమనల్ని కాపాడుతాయని అన్నారు .ఈ కార్యక్రమంలో సభ్యులు బామండ్లశంకర్ , రేపాక శ్రీనివాస్ ,కోడూరి లక్మన్, మమండ్ల నర్సయ్య, అనిల్.సుంకపాక శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# క్షయ నివారణపై సంచార వాహనం ప్రారంభం




ప్రజాభూమి ప్రతినిధి, కరీంనగర్

క్షయ నివారణ పై ప్రచార వాహనాన్ని అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ శనివారం కలెక్టరేట్ నుండి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా టీబీ నిర్మూలన అధికారి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ క్షయ నివారణ చర్యల్లో భాగంగా కేంద్ర ప్రభుత్వం నిక్షయ్ శిబిర్ పేరుతో కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని అన్నారు. ఇందులో భాగంగా ప్రజల్లో క్షయవ్యాధి రావడానికి ఎక్కువగా అవకాశం ఉన్న వారిని గుర్తించి వారికి పరీక్షలు నిర్వహిస్తామని తెలిపారు. వ్యాధి నిర్ధారణ అయిన వారికి సకాలంలో ట్రీట్మెంట్ ఇవ్వడం ద్వారా వ్యాధిని నివారించవచ్చని తెలిపారు. ఇందుకు సంబంధించిన ప్రచార వాహనం జిల్లాలో ప్రారంభమైందని, వచ్చే మార్చి 24 వరకు జిల్లాలో పర్యటిస్తుందని అన్నారు. వ్యాధి వచ్చే అవకాశం ఉన్నవారు స్వచ్ఛందంగా కూడా స్థానిక ప్రభుత్వాసుపత్రిలో ఈ పరీక్షలు ఉచితంగా చేయించుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మహేశ్వర్, వైద్య శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పరవాడ ఫార్మాసిటీలో మరో ప్రమాదం

## - పరిశ్రమలో కార్మికుల పరుగులు

అనకాపల్లి,ప్రజాభూమి

అనకాపల్లి పరవాడ జవహర్లాల్ నెహ్రూ ఫార్మాసిటీ విజయశ్రీ ఆర్గానిక్స్ లో ప్రమాదం జరిగింది. ఏఎన్ఎఫ్ బ్లాక్ లో కెమికల్స్ దించుతున్న సమయంలో ప్రమాదం సంభవించింది. డ్రయర్ లో ఉన్న ప్రోడక్ట్ ను బయటికి తీసే ప్రయత్నం చేశారు. దీంతో ఒక్కసారిగా కెమికల్ పౌడర్ విధుల్లో ఉన్న ఇద్దరు కార్మికులపై కెమికల్ పడింది. ఇద్దరు కార్మికులకు గాయాలయ్యాయి. ఈ ప్రమాదం జరిగిన ఘటన తెలిసి మిగిలిన కార్మికులు ఉలిక్కిపడ్డారు. సమాచారం తెలుసుకున్న మిగిలిన పరిశ్రమల కార్మికులు పరుగులు తీశారు. క్షతగాత్రులను.. హుటాహుటిన హాస్పిటల్ తరలించారు.జరిగిన ప్రమాదంలో గాయపడిన వారిలో పరవాడ మండల బాపడుపాలెం గ్రామానికి చెందిన చక్రపాణి సత్య వెంకట సుబ్రహ్మణ్యస్వామి కాగా, మరొకరు ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన రజాక్. ఘటనపై దర్యాప్తు ప్రారంభించారు పోలీసులు. పది రోజుల క్రితం ఠాగూర్ ఫార్మా లో విషవాయువులు లీకై తీవ్ర అస్వస్థత ఇద్దరు ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే.

# విద్యావేత్తకు అవకాశం ఇవ్వండి

- వీఎన్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్టడీ మెటీరియల్ పంపిణీ
- సిరిసిల్ల, వేములవాడ గ్రంధాలయాల్లో వూట్కూరి రవీందర్ రెడ్డి ప్రచారం



ప్రజాభూమి ప్రతినిధి సిరిసిల్ల:

ఉద్యోగ,నిరుద్యోగ విద్యారంగ సమస్యలపై పూర్తిస్థాయి లో అవగాహన ఉన్న అల్ఫోర్స్ నరేందర్ రెడ్డికి రానున్న కరీంనగర్- నిజామాబాద్- ఆదిలాబాద్- మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో అవకాశం కల్పించాలని ఆయన సోదరుడు ఊట్కూరు రవీందర్ రెడ్డి పేర్కొన్నారు... శనివారం సిరిసిల్ల జిల్లా కేంద్రం, వేములవాడ లో అల్ఫోర్స్ నరేందర్రెడ్డికి మద్దతుగా ఆయన ప్రచారం నిర్వహించారు.. జిల్లా గ్రంథాలయంలో వివిధ పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ యువతి, యువకు లకు విఎన్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన



ఉచిత స్టడీ మెటీరియల్ను అందజేశారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విఎన్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ పరిధిలోని నాలుగు ఉమ్మడి జిల్లాలలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని.. రెండు నెలల తన పర్యటనలో పలు గ్రంథాలయాలను సందర్శించి.. తన వంతుగా చాలా చోట్ల మౌళిక సదుపాయాలు కల్పించారని గుర్తు చేశారు... రాష్ట్రవ్యాప్తంగా గ్రంథాలయాల బలోపేతానికి కృషి చేస్తున్నారని..వెల్లడించారు.. దూర ప్రాంతాల నుండి జిల్లా కేంద్రం లోకి గ్రంథాలయాలకు వచ్చి చదివుకునే నిరుద్యోగుల కోసం చాలా చోట్ల తన సొంత డబ్బులతో మధ్యాహ్న భోజన సౌకర్యం కల్పించినట్టు వెల్లడించారు.. పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న యువతి యువకులు వీఎన్ఆర్ ఈ క్లాసెస్ ద్వారా ఉచితంగా అందజేసే స్టడీ మెటీరియల్ సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు... ఓటు నమోదు చేసుకొని పట్టభద్రులు డిసెంబర్ 9 లోపు తమ ఓటును నమోదు చేసుకోవాలని.. నిరుద్యోగ నిర్మూలనకు కృషి చేస్తున్న అల్ఫోర్స్ నరేందర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసిగెలిపించాలని విజ్ఞప్తి చేశారు..

# పోలీసులు అంకిత భావంతో పనిచేయాలి

- నూతన కానిస్టేబుల్లకు ఎస్సై తాండ్ర నరేష్ దిశానిర్దేశం

ప్రజాభూమి ప్రతినిధి , గన్నేరువరం



శిక్షణ పూర్తి చేసుకుని విధుల్లో చేరిన కానిస్టేబుళ్లు అంకిత భావంతో పనిచేయాలని, గ్రామాల్లో ని సమస్యలను తెలుసుకోవాలని,ప్రజలతో మమేకమై ప్రజల మన్ననలు పొందాలని ఎస్సై తాండ్ర నరేష్ అన్నారు. కొత్తగా ఎంపికై ట్రైనింగ్ పూర్తి చేసుకుని వచ్చిన కానిస్టేబుల్ లకు పరేడ్, ప్రత్యేక శిక్షణ నిర్వహించారు. ఈసందర్భంగా పోలీసు స్టేషన్ ఆవరణలో శనివారం ఎస్సై తాండ్ర నరేశ్ పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విది నిర్వహణలో పోలీసులు బాధ్యతాయుతంగా ఉండాలని, నేరాలను అరికట్టేందుకు కృషిచేయాలని అన్నారు.

## యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వేణుకు సన్మానం




ప్రజాభూమి ప్రతినిధి,చిగురుమామిడి:

కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎన్నికైన బోయిని వేణుగోపాల్నులంబాడిపల్లి కాంగ్రెస్ నాయకులు శనివారం శాలువా కప్పి చిగురుమామిడిలో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం ఆహర్నిశలు కృషి చేసిన బోయిని వేణుగోపాలను యూత్ కాంగ్రెస్ నాయకులు ఎన్నుకోవడం చాలా సంతోషించదగ్గ విషయం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఐరెడ్డి సత్యనారాయణరెడ్డి, కాట%శీ% సంపత్ రెడ్డి, కాటం సంజీవరెడ్డి, నందికొండ మల్లారెడ్డి, బాబు మియా, దశరథ రెడ్డి, చంద బోయిన రాజు తదితరులు పాల్గొన్నారు

## బాల్య వివాహాల పై అవగాహన




ప్రజాభూమి ప్రతినిధి , గన్నేరువరం

గన్నేరువరం మండల పరిధిలోని జంగపల్లి జెడ్ పి ఎచ్ ఎస్ పాఠశాలలో బాల్య వివాహాల పై అవగాహన కల్పించారు ఈసందర్భంగా నవంబర్ 27 నుండి డిసెంబర్ 10 వరకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని , మండల ప్రత్యేక అధికారి రామానుజాచార్యులు తెలిపారు. ఈసందర్భంగా బాల్య వివాహాల వల్ల కలిగే దుష్పరిణామాలపై అవగాహన కల్పించారు. ప్రొటెక్షన్ ఆఫీసర్ శాంత ఐసీడీఎస్ సూపర్వైజర్ ఇస్రత్ సుల్తానా ,పద్మ, ఐసీపీఎస్ అధికారి రమేష్ , అంగన్వాడీ టీచర్లు ,ఎచ్ ఎం శారద మరియు పిల్లలు, తల్లి తండ్రిలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాభిప్రాయం మేరకు ప్రభుత్వానికి నివేదిక అందిస్తాం

- బీసీ డెడికేటెడ్ కమిషన్ చైర్మన్ బూసాని వెంకటేశ్వరరావు

ప్రజాభూమి ప్రతినిధి, కరీంనగర్




రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్ల అమలుపై వివిధ సంఘాల నుంచి వచ్చిన వినతులను అన్ని కోణాల్లో పరిశీలించి ప్రజాభిప్రాయం మేరకు ప్రభుత్వానికి నివేదిక అందజేస్తామని బీసీ డెడికేటెడ్ కమిషన్ చైర్మన్, రిటైర్డు ఐఏఎస్ అధికారి భూసాని వెంకటేశ్వరరావు అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో కల్పించాల్సిన రిజర్వేషన్లు, దామాషాపై రాజకీయ పార్టీలు, వివిధ సంఘాలు, ప్రజల నుంచి ఉమ్మడి జిల్లాల వ్యాప్తంగా అభ్యర్థనలు స్వీకరించేందుకు ఏర్పాటు చేసిన బీసీ డెడికేటెడ్ కమిషన్ శనివారం కరీంనగర్ వచ్చింది. ఈ సందర్భంగా కలెక్టరేట్ లో కమిషన్ సెక్రటరీ బి. సైదులు, రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ రమేష్, వివిధ కుల సంఘాల నాయకులు, ప్రతినిధుల నుంచి 25 విజ్ఞప్తులు స్వీకరించారు.అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, ఆర్డీవో మహేశ్వర్, జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి అనిల్ ప్రకాష్ ఉన్నారు.విశ్వబ్రాహ్మణులు, కుమ్మరి శాలివాహన సంఘం, బీసీల్లో ఉన్న ముస్లిం మైనారిటీలు, రాష్ట్ర సంచార ముస్లిం తెగల సంఘం ఫకీర్, ముదిరాజ్, తెనుగు ముదిరాజ్, ముస్లింలలో అంతర్భాగమైన దూదేకుల సంఘం, రజక సంఘం, గౌడ సంఘం, యాదవ సంఘం, బీసీ యువజన సంఘం, కురుమ తదితర సంఘాల ప్రతినిధులు, నాయకులు కమిషన్ చైర్మన్ కు వినతి పత్రం అందించారు. రాజకీయంగా వెనుకబడి ఉన్నామని, ప్రభుత్వం గుర్తించి ప్రోత్సహించాలని ఆయా సంఘాల ప్రతినిధులు కోరారు. బీసీ ముస్లింలకు కూడా 12 శాతం రిజర్వేషన్లు వర్తింపజేయాలని ఎంఐఎం నాయకులు వినతి పత్రం అందించారు.తమలో ఉన్న ఐదు కులాలను ఒకటిగానే పరిగణించాలని విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు వినతి పత్రం అందించారు.ఈ. డబ్ల్యూ.ఎస్ రిజర్వేషన్ కోటాతో తాము తీవ్రంగా నష్ట పోతున్నామని.. దీనిని రద్దు చేయాలని పలు బీసీ సంఘాలు కోరాయి.అనంతరం కమిషన్ చైర్మన్ వెంకటేశ్వరరావు విలేకరులతో మాట్లాడుతూ.. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లు ఎలా ఉండాలో హైకోర్టు ఉత్తర్వుల మేరకు ప్రభుత్వం ఈ కమిషన్ ను ఏర్పాటు చేసిందన్నారు.ఇప్పటికే కమిషన్ 9 ఉమ్మడి జిల్లాల్లో పర్యటించి ప్రజలు, పార్టీల నుంచి అభిప్రాయాలు సేకరించిందన్నారు. బీసీలు ఏ విధంగా ఉన్నారు వారి రాజకీయ స్థితిగతులపై నివేదిక తయారు చేసి ప్రభుత్వానికి ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. బీసీల్లో కొందరికే రిజర్వేషన్లు అందుతున్నాయని.. బీసీలందరికీ సంక్షేమ ఫలాలు అందేలా చూడాలనికొన్ని సంఘాల వారు తమ దృష్టికి తీసుకొచ్చారని వివరించారు.జనాభా ప్రకారం రిజర్వేషన్లు అమలు చేయాలని ఆయా సంఘాల ప్రతినిధులు కోరినట్లు తెలిపారు.ఇంటింటి సర్వే వివరాలు వచ్చిన తరువాత ప్రభుత్వానికి తుది నివేదిక అందిస్తామని చైర్మన్ పేర్కొన్నారు.అంతకుముందు ఆర్అండ్ బీ గెస్ట్ హౌస్ వద్ద కమిషన్ చైర్మన్, సభ్యులకు అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, నగరపాలిక కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, శిక్షణ కలెక్టర్ అజయ్ యాదవ్, ఆర్డీవో మహేశ్వర్ బీసీ సంక్షేమ శాఖ అధికారి అనిల్ ప్రకాష్ స్వాగతం పలికారు.

# దామరచర్లను ఆధీనంలోకి తీసుకున్న పోలీసులు

## - బీఆర్ఎస్ నాయకుల అరెస్టు




**నల్లగొండ, ప్రజాభూమి**

సీఎం రేవంత్ నల్లగొండ జిల్లా దామరచర్లలో నిర్మించిన యాదాద్రి విద్యుత్ కేంద్రంతోపాటు పలు ప్రాజెక్టులను ప్రారంభించనున్నారు. ఇప్పటికే దామరచర్లను పూర్తిగా ఆదీనంలోకి తీసుకున్న పోలీసులు జిల్లా వ్యాప్తంగా బీఆర్ఎస్ నాయకులను ముందస్తు అరెస్టు చేస్తున్నారు. శనివారం తెల్లవారుజాము నుంచే అరెస్టుల పర్వం మొదలైంది. నల్లగొండ మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి, నకిరేకల్, మిర్యాలగూడ ఎమ్మెల్యేలు చిరుమర్తి లింగయ్య, నల్లమోతు భాస్కర్ రావును హౌస్ అరెస్టు చేశారు. అదేవిధంగా నల్లగొండ మున్సిపాలిటీ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డితోపాటు పలువురు పట్టణ పార్టీ నాయకులను అదుపులోకి తీసుకున్నారు. కనగల్ మాజీ ఎంపీపీ కరీం పాషా, తిప్పర్తి, మాడ్గులపల్లి మండలాల్లో బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులను అరెస్టు చేసి ఆయా పోలీస్ స్టేషన్లకు తరలించారు. ఇక మిర్యాలగూడ, నార్కట్‌పల్లి, చిట్యాల మండలాల్లో కూడా బీఆర్ఎస్ లీడర్లను మందుస్తుగా అదుపులోకి తీసుకున్నారు. దీంతో పోలీసుల తీరుపై బీఆర్ఎస్ నాయకులు మండిపడుతున్నారు. తామేం తప్పు చేశామని అరెస్టు చేస్తున్నారని ప్రశ్నిస్తున్నారు.

# తుమ్మల వ్యాఖ్యలపై కేటీఆర్ మండిపాటు

## - అన్నదాతల ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తే ఊరుకోం : మాజీ మంత్రి కేటీఆర్



**హైదరాబాద్, ప్రజాభూమి**

డబ్బులు వచ్చే వ్యవసాయం చేయాలే తప్ప.. అడుక్కుతినే బతుకు వద్దంటూ రైతులను ఉద్దేశించి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అన్నదాతల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసి, రైతును రహదారులపైకి లాగిన మీరా రైతుల గురించి మాట్లాడేదని మండిపడ్డారు. రైతుభరోసాకు ఎగనామం పెట్టి, రుణమాఫీ పేరుతో కనికట్టు చేసిన మీరా రైతుల గురించి మాట్లాడేదంటూ ధ్వజమెత్తారు. రైతులు ఎప్పుడూ ఆశపడతారు తప్ప అడుక్కోరని చెప్పారు. వారికి సమయం రాకపోదని, మీకు తగిన గుణపాఠం చెప్పకపోరంటూ ఎక్స్ వేదికగా విమర్శించారు. 'రైతే రాజు నినాదం కాదు కేసీఆర్ ప్రభుత్వ విధానం. అడగకుండానే రైతుబంధు.. అడగకుండానే రైతుబీమా.. అడగకుండానే సాగునీళ్లు.. అడగకుండానే ఉచితంగా 24 గంటల కరంటు.. అడగకుండానే 100 శాతం పంటల కొనుగోళ్లు. దశాబ్దాల కాంగ్రెస్ పాలనతో వ్యవసాయ రంగం వెన్నువిరిగి, బతుకుదెరువు కోసం వలసబాట పట్టిన అన్నదాతలలో ఆత్మవిశ్వాసం నింపి వ్యవసాయం దండగ కాదు పండగ అని చాటిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానిది. కరోనా విపత్తులోనూ కర్షకులకు బాసటగా నిలిచిన చరిత్ర కేసీఆర్ గారిది. ప్రతి ఊరికీ వెళ్లి పంటలు కొనుగోలు చేసిన ఘనత కేసీఆర్ గారిది.

రైతుబంధును రాజకీయం చేసి, రైతుభరోసా అంటూ భ్రమలు కల్పించి, రైతుభీమాను మాయం చేసి, 24 గంటల ఉచిత విద్యుత్తును ప్రశ్నార్థకం చేసి.. పంటల కొనుగోళ్లకు పాతరవేసి సాగునీళ్లను సాగనంపి.. అన్నదాతల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసి రైతును రహదారుల పైకి లాగిన మీరా.. రైతుల గురించి మాట్లాడేది! రైతుభరోసాకు ఎగనామం పెట్టి, రుణమాఫీ పేరుతో కనికట్టు చేసిన మీరా.. రైతుల గురించి మాట్లాడేది! ఇల్లిల్లూ తిరిగి అబద్ధపు హామీలు ఇచ్చి నాడు ఓట్లు అడుక్కున్న చరిత్ర మీది. అధికారం దక్కాక ఇల్లిల్లూ తిరిగి ఎమ్మెల్యేలను అడుక్కుని, కొనుక్కున్న చరిత్ర మీది. రైతులు ఎప్పుడూ.. ఆశపడతారు తప్ప అడుక్కోరు. సమయం రాక పోదు, మీకు గుణపాఠం చెప్పక పోరు. జాగో తెలంగాణ జాగో' అంటూ కేటీఆర్ ట్వీట్ చేశారు.

# నిజామాబాద్‌లో నమస్తే తెలంగాణ- తెలంగాణ టుడే ఆటో షో

**నిజామాబాద్, ప్రజాభూమి**

నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని పాత కలెక్టరేట్ మైదానంలో నమస్తే తెలంగాణ- తెలంగాణ టుడే ఆటో షో ఘనంగా ప్రారంభమైంది. ముఖ్య అతిథిగా నిజామాబాద్ నగర మేయర్ దండు నీతూ కిరణ్ హాజరయ్యారు. ఎస్బీఐ డీజీఎం బిజయ్ కుమార్ సాహూ, యూబీఐ ఏజీఎం ప్రవీణ్ వేణుగోపాలన్‌లతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేశారు. నిజామాబాద్‌లో నమస్తే తెలంగాణ ఆధ్వర్యంలో 4వ ఎడిషన్ ఆటో షో మొదలవడం పట్ల అతిథులు హర్షం వ్యక్తం చేశారు. నగరవాసుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన ఈ ఆటో షో దిగ్విజయం కావాలని వారంతా ఆకాంక్షించారు. మొత్తం 17 స్టాళ్లను ఏర్పాటు చేశారు. ఔత్సాహిక కొనుగోలుదారులందరికీ అన్ని రకాల వాహనాలను ఒకే వేదికపై అందించాలన్న ఉద్దేశంతో 'నమస్తే తెలంగాణ, తెలంగాణ టుడే' గత మూడేండ్లుగా దిగ్విజయవంతంగా ఆటో షోను నిర్వహిస్తున్నది.

ప్రజల స్పందనను స్ఫూర్తిగా తీసుకుని మరోసారి వాహన ప్రదర్శనకు ఏర్పాట్లు చేసింది. శని, ఆదివారాల్లో ఉదయం 9 నుంచి రాత్రి 8 గంటల వరకు నిర్వహిస్తున్న ఈ ఆటో షోకు వచ్చే సందర్శకులకు ప్రవేశం ఉచితం. కాలానుగుణంగా వస్తున్న మార్పులతో పాటు వాహనదారుల అభిరుచికి అనుగుణంగా మార్కెట్‌లోకి వస్తున్న అధునాతన వాహనాలను ఇక్కడ ప్రదర్శనకు ఉంచనున్నారు. అలాగే, వాహనాల కొనుగోలుకు అవసరమైన లోన్లు ఇచ్చేందుకు బ్యాంకులు, ఫైనాన్స్ సంస్థలు కూడా ఇక్కడ కొలువుదీరనున్నాయి. కియా, మారుతి, నిస్సాన్, హ్యుండాయ్, నెక్సా, టాటా, రాయల్ ఎన్‌ఫీల్డ్, హీరో, హెూండా, టీవీఎస్, ఏథార్, చేతక్ తదితర కంపెనీలు షోలో పాల్గొంటున్నాయి. యూనియన్ బ్యాంక్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, బ్యాంక్ ఆఫ్ బరోడా సందర్శకుల కోసం ఇక్కడ స్టాళ్లు ఏర్పాటు చేశాయి.

# కూటమికి సారథ్యం వహిస్తా

- ఇండియా కూటమికి నాయకత్వం వహించేందుకు సిద్ధం
- భాగస్వామ్య పక్షాలు కోరితే సిద్ధంగా ఉన్నా..
- చానల్ ఇంటర్వ్యూలో మమతా బెనర్జీ కీలక వ్యాఖ్యలు
- మమతా బెనర్జీ ప్రకటనపై భాగస్వామ్య పక్షాల మిశ్రమస్పందన

**కోల్‌కత్తా,ప్రజాభూమి**

ఇండియా కూటమికి నాయకత్వం వహించేందుకు సిద్ధంగా ఉన్నానన్న బంగాల్ సీఎం, టీఎంసీ అధినేత్రి మమతా బెనర్జీ ప్రకటనపై భాగస్వామ్య పక్షాల నుంచి మిశ్రమస్పందన వ్యక్తమవుతోంది. భాగస్వామ్య పక్షాలు కోరితే ఇండియా కూటమికి సారథ్యం వహించేందుకు సిద్ధంగా ఉన్నట్లు ఓ జాతీయ ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో మమతా బెనర్జీ పేర్కొనటంతో చర్చ మొదలైంది. ఇండియా కూటమిని తానే ఏర్పాటు చేశానన్న దీదీ దాన్ని సరిగ్గా నిర్వహించాల్సిన బాధ్యత సారథి స్థానంలో ఉన్న వారిపై ఉందన్నారు.కాంగ్రెస్ సరైన ప్రదర్శన చేయకపోతే తానేం చేయలేనంటూ హరియాణా, మహారాష్ట్ర ఎన్నికల ఫలితాలను దృష్టిలో ఉంచుకొని మమతా బెనర్జీ అన్నారు. బంగాల్ సీఎం వ్యాఖ్యలపై కాంగ్రెస్ తీవ్రంగా స్పందించింది. జాతీయస్థాయి బాధ్యతలకు సంబంధించి మమతాబెనర్జీ సామర్థ్యాన్ని ప్రశ్నించింది. బంగాల్‌లో వరుసగా 3సార్లు అధికారం చేపట్టినప్పటికీ దేశవ్యాప్తంగా టీఎంసీని విస్తరించేందుకు చేసిన ప్రయత్నాలు ఫలించలేదని గుర్తుచేసింది. బంగాల్‌ను దాటి పార్టీని విస్తరించలేని సీఎం జాతీయస్థాయి నాయకత్వ బాధ్యతలు చేపట్టి ఎలా రాణించగలరని కాంగ్రెస్ నేతలు ప్రశ్నించారు. అయితే దీదీ ప్రకటనను కూటమిలోని కీలక పార్టీలైన సమాజ్‌వాదీ పార్టీ, శివసేన ఉద్ధవ్ వర్గాలు సమర్థించాయి. కూటమి బాధ్యతలు మమతకు అప్పగించాలనే విషయంలో తమ పూర్తి మద్దతు ఉంటుందని ప్రకటించాయి. బంగాల్‌లో బీజేపీని



ఆమె ఒంటరిగా, ఎంతో సమర్థంగా నిలువరిస్తున్నారని ఎస్పీ నేతలు ప్రశంసించారు. కూటమిలో మమతాబెనర్జీ ప్రధాన భాగస్వామి కావాలని కోరుకుంటున్నట్లు శివసేన ఉద్ధవ్ వర్గం నేత సంజయ్ రౌత్ తెలిపారు. త్వరలోనే మిత్రపక్షాలతో కలిసి కోల్‌కతాకు వెళ్లి దీదీతో భేటీ కానున్నట్లు చెప్పారు. ఇండియా కూటమి సమావేశం జరిగినప్పుడు ఈ విషయాన్ని ప్రస్తావించనున్నట్లు రౌత్ తెలిపారు.బంగాల్‌లో బీజేపీ అధికారం చేపట్టకుండా చేయటంలో మమత బెనర్జీ విజయవంతం అయ్యారని ఆ పార్టీకి చెందిన నాయకురాలు ప్రియాంక చతుర్వేది ప్రశంసించారు. బిహార్ మాజీ సీఎం లాలూప్రసాద్ యాదవ్ కూటమికి నేతృత్వం వహించేందుకు సరైన నాయకుడవుతారని ఆర్?జేడీ అభిప్రాయపడింది. హరియాణా, మహారాష్ట్ర ఫలితాలపై కాంగ్రెస్ ఆత్మపరిశీలన చేసుకోవాలని సీపీఐ ప్రధాన కార్యదర్శి డి.రాజా అన్నారు. ఇండియా కూటమి సారథ్యం వహిస్తున్న ఆ పార్టీ మిత్రపక్షాలకు సరైన ప్రాతినిధ్యం ఇవ్వలేదని దుయ్యబట్టారు.

# ఆరునెలల్లో ఉపాధ్యాయ పోస్టుల భర్తీ

- మెగా డీఎస్సీని పారదర్శకంగా నిర్వహిస్తాం
- 6,347పోస్టులతో మెగా డీఎస్సీ ప్రకటించాం
- ఉపాధ్యాయులు చదువు మాత్రమే చెప్పాలి
- ఆంధ్రా మోడల్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ రూపొందిస్తున్నాం
- పిల్లలను పిడుగులను తయారు చేసే బాధ్యత నాదే
- కేజీ టూ పీజీ కరికులం మారుస్తున్నాం
- చదువుతో పాటు నైతిక విలువలు చాలా ముఖ్యం
- మహిళల్ని గౌరవించడం చిన్న వయస్సులోనే నేర్పించాలి
- ముందు సమాజంలో మార్పు రావాలి
- మెగా పేరెంట్స్-టీచర్స్ మీటింగ్‌లో మంత్రి లోకేష్

**అమరావతి,ప్రజాభూమి**

అధికారంలోకి వచ్చిన వెంటనే 16,347పోస్టులతో మెగా డీఎస్సీ ప్రకటించామని మంత్రి లోకేశ్ అన్నారు. ఆరునెలల్లో ఉపాధ్యాయ పోస్టుల భర్తీ ప్రక్రియ పూర్తిచేస్తామన్నారు. ఈ క్రమంలో మెగా డీఎస్సీని పారదర్శకంగా నిర్వహించబోతున్నామని మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. మెగా పేరెంట్స్ - టీచర్స్ మీటింగ్ చూస్తుంటే సంక్రాంతి పండుగ ముందే వచ్చినట్టుగా ఉందని అన్నారు. మెగా పేరెంట్స్ %-% టీచర్స్ మీటింగ్ లో భాగంగా బాపట్ల మున్సిపల్ హైస్కూలులో జరిగిన కార్యక్రమానికి మంత్రి లోకేశ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడుతూ..."మిమ్మల్ని చూసిన తరువాత నాకు నా స్కూల్ డేస్ గుర్తు వచ్చాయి. చిన్నప్పుడు మా స్కూల్ లో పేరెంట్స్ - టీచర్స్ మీటింగ్ జరిగితే మా అమ్మ వచ్చేవారు. మా నాన్న అప్పటికే రాష్ట్రానికి టీచర్ కాబట్టి నా స్కూల్ కు రావడానికి ఆయనకి టైం ఉండేది కాదు. పిల్లల్లో నాకు దేవుడు కనిపిస్తాడు. పిల్లలంతా నా కొడుకు దేవాన్ష్ లాగే అనిపిస్తారు. మా వాడు హైదరాబాద్ లో నేను అమరావతి. వాడితో ఆడుకోవడం కూడా కుదరడం లేదు.ఎంత ఒత్తిడిలో ఉన్నా...ఎన్ని పనులు ఉన్నా..పిల్లలు కనిపిస్తే నేను ఆగిపోతాను. సరదాగా కాసేపు వాళ్లతో ఆడుకుంటాను. పిల్లల బంగారు భవిష్యత్తును తీర్చిదిద్దే విద్యాశాఖ మంత్రిని కావడం నా అదృష్టం. ఏ వృత్తి చేపట్టిన వారైనా వారిని తీర్చిదిద్దేది ఉపాధ్యాయులే. ఉపాధ్యాయులంటే నాకు ఎంతో గౌరవం. జాతిపిత మహాత్మాగాంధీజీ చెప్పినట్లు విద్య ద్వారానే సామాజిక మార్పు సాధ్యమవుతుందని మా ప్రభుత్వం బలంగా నమ్ముతోంది. సీఎం చంద్రబాబు విజనరీ ఆలోచనలతో మన విద్యా వ్యవస్థ దేశానికే ఆదర్శంగా ఉండేలా ఆంధ్ర మోడల్ తీసుకొస్తున్నాం"అన్నారు.మెగా పీటీఎం ద్వారా ప్రభుత్వ పాఠశాలలు, టీచర్లు, విద్యార్థులు, తల్లిదండ్రులు మధ్య బంధం బలపడుతుందని మంత్రి లోకేశ్ అన్నారు. ఒక వ్యవస్థ బాగుపడాలంటే...అందులో అందరూ భాగస్వామ్యం అవ్వాలన్నారు. విద్యా వ్యవస్థ ఆదర్శంగా ఉండాలంటే సమాజ భాగస్వామ్యం తప్పనిసరి అని సీఎం చెప్పారన్నారు. ముఖ్యమంత్రి ఆదేశాలు, సూచనలతో బడి భవిష్యత్తు కోసం చదివే పిల్లలు-వారి తల్లిదండ్రులు, చదువు చెప్పే ఉపాధ్యాయులు-గైడ్ చేసే హెడ్మాస్టర్లు, పాఠశాల యాజమాన్య కమిటీలు, దాతలు, పూర్వ విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థలు కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. ఇదే లక్ష్యంతో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశం రాష్ట్రమంతా ఒకేరోజున పండగ వాతావరణంలో నిర్వహించుకుంటున్నామన్నారు ."పేరెంట్-టీచర్ మీటింగ్ ఒక రికార్డు. రాష్ట్రమంతా ఒకేసారి వేలాది స్కూళ్లలో, లక్షలాది విద్యార్థు లు-టీచర్లు-తల్లిదండ్రులు సమావేశం కావడం ఒక చరిత్ర. రాష్ట్ర వ్యాప్తంగా 45,094 ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలలలో ఒకేసారి నిర్వహిస్తున్నాం. ఇందులో 35 లక్షల మంది విద్యార్థులు, 71 లక్షల తల్లిదండ్రులు, 1,88,266 మంది ఉపాధ్యాయులు, 50 వేలకు పైగా ప్రజాప్రతినిధులు పాల్గొంటున్నారు. ఈ సమావేశాలతో బడితో తల్లితండ్రులకు ఆత్మీయ బంధంఏర్పడుతుంది. విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తుంది. ఈ సమావేశం ద్వారా పాఠశాలల సమస్యలు తెలుస్తాయి. పిల్లలు ఎలా చదువుతున్నారో తల్లిదండ్రులకు తెలుస్తుంది. విద్యార్థులకు హెూలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డులు అందిస్తున్నాం. హెల్త్ డిపార్ట్మెంట్ సహకారంతో కొన్ని టెస్టులు చేసి ఆ రిపోర్ట్ కూడా పొందుపరుస్తున్నాం. దీని వల్ల విద్యార్థుల ఆరోగ్యం ఎలా ఉందో తల్లిదండ్రులు, టీచర్లకు తెలుస్తుంది. పిల్లల ఆరోగ్యంపై జాగ్రత్తలు తీసుకోవడానికి దీనిద్వారా



ఆస్కారమేర్పడుతుంది. విద్యా వ్యవస్థను గాడిలో పెట్టే బాధ్యతను సీఎం నాపై పెట్టారు. విద్యాశాఖ అంటే ఎన్నో సవాళ్లతో కూడినది...అయినా ఛాలెంజ్ గా తీసుకుని నిర్వహిస్తున్నాను. విద్యా వ్యవస్థను రాజకీయాలకు దూరంగా ఉంచాలని కఠిన నిర్ణయాలు తీసుకుంటున్నామని అన్నారు. సీఎం చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వానికి రంగులు - ఫోటోల పిచ్చి లేదని మంత్రి లోకేశ్ అన్నారు. తాను మంత్రి అయిన వెంటనే ఫోటోలు, రంగులు తీసేయమని ఆదేశాలు జారీ చేశానన్నారు. స్కూల్స్ లో ఒక్క జాబ్ మేళాలు తప్ప ఇతర ఏ కార్యక్రమాలు నిర్వహించకూడదని నిర్ణయం తీసుకున్నామన్నారు. రాజకీయ కార్యక్రమాలకు పిల్లల్ని తీసుకొని వెళ్లకూడదని స్ట్రిక్ట్ గా చెప్పానన్నారు. విద్యార్థులకు స్ఫూర్తి కలిగించేలా చరిత్రను, సంస్కృతిని గుర్తుచేసేలా విద్యారంగంలో విశేష సేవలందించిన వ్యక్తుల పేర్లను ప్రభుత్వ పథకాలకు పెట్టి వాటిని సమర్థవంతంగా ముందుకు తీసుకెళుతున్నామన్నారు. 1 నుంచి 12వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు రూ. 944 కోట్లతో ఉచితంగా"సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర స్టూడెంట్ కిట్స్"పంపిణీ చేశామన్నారు. "డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజన పథకం"కింద లక్షలాది మంది విద్యార్థులకు రుచికరమైన, నాణ్యమైన, ఆయా ప్రాంతాల ఆహార అలవాట్లను గౌరవిస్తూ పౌష్టికాహారం అందిస్తున్నామన్నారు. ఉపాధ్యాయులు చదువు మాత్రమే చెప్పాలి, మరుగుదొడ్లు, భోజనం ఫోటోలు తీయడం వారి బాధ్యత కాదని మంత్రి లోకేశ్ అన్నారు. దీనిపై ఇప్పటికే ఆదేశాలు ఇచ్చామన్నారు. రాష్ట్రంలో టీచర్లు చదువు మాత్రమే చెప్పాలి ఇతర పనులు, పనికిమాలిన యాప్స్ తొలగించాలని నిర్ణయం తీసుకున్నామన్నారు. ఆంధ్రా మోడల్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ రూపొందిస్తున్నామని తెలిపారు. పిల్లలను పిడుగులను తయారు చేసే బాధ్యత నాది అన్నారు. కేజీ టూ పీజీ కరికులం మారుస్తున్నామని తెలిపారు. చదువుతో పాటు నైతిక విలువలు చాలా ముఖ్యమని, మహిళల్ని గౌరవించడం చిన్న వయస్సు నుండే నేర్పించాలన్నారు. ముందు సమాజం లో మార్పు రావాలని, కొందరు చేతికి గాజులు వేసుకున్నావా అని మాట్లాడతారు, అమ్మాయి లా ఏడవకు అని అంటారు. ఈ మాటలు విన్న ప్రతి సారి నాకు బాధ వేస్తుందన్నారు. ఇవన్నీ పోవాలని, ఆడ, మగ సమానం అనే భావన కలిగేలా ప్రత్యేక పాఠ్యాంశాలు తీసుకొస్తామన్నారు. పిల్లల్లో నైతిక విలువలు పెంచడం కోసం నైతిక విలువల సలహాదారునిగా చాగంటి కోటేశ్వర రావును నియమించామన్నారు. విద్యార్థులు చదువుతో పాటు అన్ని విషయాల్లో నంబర్ 1 గా ఉండాలి అనేది తమ లక్ష్యం అన్నారు. విద్యార్థుల సామర్థ్యాలను తెలుసుకోవడానికి డిజిటల్ ల్యాబ్స్ ఏర్పాటు చెయ్యబోతున్నామన్నారు. స్టూడెంట్స్ లెర్నింగ్ అవుట్ కమ్స్ పై దృష్టిపెట్టామని తెలిపారు. అన్ని స్కూల్స్ లో టేబుల్స్ , లీక్ ప్రూఫ్ క్లాస్ రూమ్స్, తాగునీరు, మౌలిక వసతులు ఏర్పాటు చేస్తున్నామన్నారు. గత ప్రభుత్వం లా అర్ధరాత్రి ఆత్మలతో మాట్లాడి నిర్ణయాలు తీసుకోమన్నారు. విద్యాశాఖలో ఏ నిర్ణయం తీసుకున్నా.. విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, సంఘాలతో చర్చించి మాత్రమే తీసుకుంటున్నామన్నారు. డ్రగ్స్, గంజాయికి ఎడిక్ట్ అవ్వడం వలన ఒక తరం నాశనం అయ్యే ప్రమాదం ఉందన్నారు. అందుకే డ్రగ్స్ పై యుద్ధం చేస్తున్నామని పేర్కొన్నారు. ఇందుకోసం క్యాబినెట్ సబ్ కమిటీ, టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేశామన్నారు. ప్రైవేట్ స్కూల్స్ టీచర్ల కంటే ప్రభుత్వ పాఠశాలల టీచర్లు బాగా పాఠాలు చెబుతారన్నారు. రాబోయే నాలుగేళ్లలో అన్ని ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేస్తామని, ప్రభుత్వ పాఠశాలలను 4స్టార్ రేటింగ్ కు తీసుకురావాలన్న సీఎం ఆదేశాలను పాటిస్తామన్నారు.

# కుప్పంలో రెండు థియేటర్లు సీజ్

**చిత్తూరు, ప్రజాభూమి:**

చిత్తూరు జిల్లా కుప్పంలో అల్లు అర్జున్ ఫ్యాన్స్‌కు షాక్ తగిలింది. పుష్ప 2 చిత్రం ప్రదర్శితమవుతున్న థియేటర్లను అధికారులు సీజ్ చేశారు. దీనిపై అల్లు అర్జున్ అభిమానులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కుప్పంలో ఓ స్థానిక నేతకు చెందిన లక్ష్మీ, మహాలక్ష్మీ థియేటర్లలో పుష్ప 2 చిత్రాన్ని ప్రదర్శిస్తున్నారు. అయితే తాజాగా ఈ రెండు థియేటర్లను రెవెన్యూ అధికారులు సీజ్ చేశారు. థియేటర్ల లైసెన్స్ రెన్యువల్ చేసుకోకుండా, ఎన్‌వోసీ సర్టిఫికెట్ లేకుండానే సినిమాను ప్రదర్శిస్తున్నారంటూ నోటీసులు ఇచ్చారు. అర్ధాంతరంగా సినిమాను నిలిపివేసి మరీ థియేటర్‌కు తాళాలు వేశారు. దీంతో వీకెండ్‌లో సినిమా చూడాలని ఎంతో ఆశగా వచ్చిన ఫ్యాన్స్ తీవ్ర నిరాశకు గురయ్యారు. లైసెన్స్ రెన్యువల్ చేసుకోకుండా థియేటర్‌లో సినిమాలు ప్రదర్శిస్తున్నారని అధికారులు చెబుతున్నప్పటికీ.. దీనివెనుక కక్ష సాధింపు ఉన్నట్లుగా ఫ్యాన్స్ భావిస్తున్నారు. ఇటీవల జరిగిన ఎన్నికల సమయంలో నంద్యాలకు వెళ్లిన అల్లు అర్జున్ వైసీపీ నేత శిల్పా రవికి మద్దతు పలకడం పవన్ కల్యాణ్ అభిమానులతో పాటు కూటమి నాయకులు, కార్యకర్తలకు ఆగ్రహం తెప్పించింది. సొంత ఫ్యామిలీకి చెందిన జనసేన అధినేత పవన్ కల్యాణ్ పార్టీకి కాకుండా ప్రత్యర్థులకు ప్రచారం చేయడమేంటని అల్లు అర్జున్‌పై పలువురు కక్ష కట్టారు. ఈ క్రమంలోనే పుష్ప 2 సినిమాపై కావాల్సినంత నెగిటివ్ ప్రచారం



చేయాలని చూశారు. కానీ డిసెంబర్ 5వ తేదీన విడుదలైన పుష్ప 2 చిత్రం బ్లాక్‌బస్టర్ టాక్‌తో దూసుకెళ్తోంది. తొలిరోజే అత్యధిక గ్రాస్ వసూలు చేసిన సినిమాగా కూడా రికార్డు సృష్టించింది. ఈ క్రమంలోనే బన్నీకి వస్తున్న క్రేజ్ చూసి ఓర్వలేకనే ఇలా టీడీపీ నాయకులు కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని అభిమానులు భావిస్తున్నారు.

# సెంచరీ తర్వాత హెడ్ విచిత్రమైన సెలబ్రేషన్..



ఆస్ట్రేలియా విధ్వంసక ఓపెనర్ ట్రావిస్ హెడ్ తన బ్యాట్ పవర్ ఏంటో మరోమారు చూపించాడు. టీమిండియాతో జరుగుతున్న రెండో టెస్ట్‌లో రెచ్చిపోయి బ్యాటింగ్ చేశాడు హెడ్. ధనాధన్ సెంచరీతో మ్యాచ్‌ను కంగారూల వైపు తిప్పాడు. టెస్టుల్లో టీ20 తరహా బ్యాటింగ్‌తో అదరగొట్టాడు. డిఫెన్స్ కంటే అటాకింగ్‌కే అధిక ప్రాధాన్యం ఇచ్చాడు. చెత్త బంతుల్ని బౌండరీకి తరలించిన హెడ్.. మంచి బంతులకు రెస్పెక్ట్ ఇచ్చాడు. క్రీజులో సెటిల్ అయ్యాక వాటిని కూడా భారీ షాట్లుగా మలిచాడు. ఈ క్రమంలో 111 బంతుల్లో సెంచరీ పూర్తి చేసుకున్నాడు హెడ్. అయితే మూడంకెల మార్క్‌ను అందుకున్నాక అతడు విచిత్రంగా సెలబ్రేట్ చేసుకున్నాడు.

సెంచరీ పూర్తవగానే తన స్టైల్‌లో హెల్మెట్ తీసి బ్యాట్ మీద పెట్టి సెలబ్రేట్ చేసుకున్నాడు హెడ్. అలాగే బ్యాట్‌ను రెండు చేతుల్లో పట్టుకొని చిన్న పిల్లల్ని గారాబం చేస్తున్న మాదిరిగా అటూ ఇటూ ఊపాడు. దీంతో అతడు ఎందుకిలా చేశాడనేది చాలా మందికి అర్థం కాలేదు. హెడ్ సెలబ్రేషన్‌కు అర్థం ఏంటని తెలుసుకోసాగారు. అయితే అతడు ఇలా చేయడానికి ఓ కారణం ఉంది. నవంబర్ 4వ తేదీన హెడ్‌కు కుమారుడు జన్మించాడు. అతడికి హారిసన్ అని నామకరణం చేశారు. బిడ్డ పుట్టాక కొట్టిన సెంచరీ కావడంతో హెడ్ ఇలా సెలబ్రేట్ చేసుకున్నాడు. ఆ సమయంలో గ్రౌండ్‌లో అతడి భార్య జెస్సికా డేవిస్‌తో పాటు వారసుడు హారిసన్ కూడా ఉన్నారు.

హెడ్ సెంచరీని అతడి ఫ్యామిలీ కూడా సెలబ్రేట్ చేసుకుంది. స్టేడియంలోని అభిమానులు కూడా చప్పట్లు కొడుతూ, ఈలలు వేస్తూ సంబురాలు చేసుకున్నారు. ఇక, అడిలైడ్ టెస్ట్ విషయానికొస్తే.. ఆసీస్ తొలి ఇన్నింగ్స్‌లో ప్రస్తుతం 9 వికెట్లకు 332 పరుగులతో ఉంది. కంగారూల ఆధిక్యం 152 పరుగులకు చేరుకుంది. టీమిండియా నెగ్గాలంటే సెకండ్ ఇన్నింగ్స్‌లో భారీ స్కోరు చేయక తప్పదు. కనీసం 350 పైచిలుకు లక్ష్యం ఇస్తే గెలిచే ఛాన్స్ ఉండదు. గెలవాలన్నా, ఓటమి నుంచి తప్పించుకోవాలన్నా అంతా బ్యాటర్ల చేతుల్లోనే ఉంది. తొలి ఇన్నింగ్స్‌లో ఫ్లాప్ అయిన మన బ్యాటింగ్ యూనిట్ రెండో ఇన్నింగ్స్‌లోనైనా మ్యాజిక్ చేస్తుందేమో చూడాలి.



# క్రికెట్‌లో ఫాస్టెస్ట్ బంతి భువనేశ్వర్‌దే

## ఏకంగా 200కి.మీ వేగం మరి!

టీమ్‌ఇండియా స్టార్ పేసర్ మహ్మద్ సిరాజ్ వెరైటీ ఘనత సాధించాడు. ఆస్ట్రేలియాతో జరుగుతున్న రెండో టెస్టులో అతడు 181.6 కి.మీ. వేగంతో బంతిని విసిరాడు! అయితే అది నిజం కాదు. స్పీడ్ గన్‌లో సాంకేతిక లోపం వల్ల అలా జరిగింది. 25 ఓవర్లో సిరాజ్ వేసిన ఓ బంతి ఏకంగా 181.6 కి.మీ. వేగంతో దూసుకెళ్లినట్లు స్పీడ్ గన్ చూపించింది. దీంతో ఒక్కసారిగా అందరూ ఆశ్చర్యపోయారు. తీరా, సాంకేతిక లోపం వల్ల అలా జరగడం వల్ల ఇది సోషల్ మీడియాలో ఇది తెగ వైరల్ అయ్యింది. ఫుల్ మీమ్స్ క్రియేట్ అయ్యాయి.

అయితే ఇలాంటి అనుభవమే గతంలో టీమ్‌ఇండియా సీనియర్ పేసర్ భువనేశ్వర్ కుమార్‌కు కూడా ఎదురైంది. ఓ ఓవర్‌లో భువీ 201 కి.మీ, 208 కి.మీ. వేగంతో బంతులు విసిరినట్లు స్పీడ్ గన్ చూపించింది. 2022లో ఐర్లాండ్‌తో జరిగిన టీ20 మ్యాచ్‌లో ఈ సంఘటన జరిగింది. అక్కడు కూడా స్పీడ్ గన్ పొరపాటుగా చూపించనట్లు తర్వాత తెలిసింది. దీంతో అత్యధిక వేగంలో బౌలింగ్ చేసింది సిరాజ్ కాదు భువీనే అంటూ సోషల్ మీడియాలో ఫన్నీ మీమ్స్ వైరల్ అవుతున్నాయి. నెటిజన్లు ఆ మ్యాచ్‌ను గుర్తుచేసుకుంటున్నారు.క్రికెట్‌లో ఫాస్టెస్ట్ డెలివరీ పాకిస్థాన్ మాజీ ప్లేయర్ షోబయ్ అక్తర్ పేరిటే ఉంది. అతడు ఓ బంతిని గంటకు 161.3 కిలోమీటర్ల వేగంతో విసిరాడు. 2003 వన్డే ప్రపంచకప్‌లో ఇంగ్లాండ్‌తో మ్యాచ్‌లో ఈ అరుదైన రికార్డ్ నమోదైంది. ఇప్పటికీ క్రికెట్ హిస్టరీలో అత్యంత వేగవంతమైన బంతి.

# పారా క్రీడల్లో తెలుగోళ్లకు 7 పతకాలు

ప్రపంచ ఎబిలిటీ పారా యూత్ గేమ్స్‌లో తెలుగు రాష్ట్రాల క్రీడాకారులు ఏడు పతకాలు కైవసం చేసుకున్నారు. థాయ్‌లాండ్‌లో జరుగుతున్న ఈ పోటీల్లో భారత్ ఐదు స్వర్ణాలు సహా మొత్తం 16 పతకాలు నెగ్గగా, అందులో తెలుగోళ్లు ఏడు సాధించడం విశేషం. తెలంగాణ అథ్లెట్ దేవేంద్ర అండర్-17 షాట్‌పుట్, డిస్కస్‌త్రోలో రెండు పసిడి, 100 మీటర్ల స్ప్రింట్‌లో రజతం, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన శివాని అండర్-20 షాట్‌పుట్‌లో స్వర్ణం నెగ్గారు. ఇక అండర్-17 కేటగిరీ హైజంప్‌లో లోకేష్ స్వర్ణం, షాట్‌పుట్, డిస్కస్‌త్రోలలో సతీష్ రజతాలు సాధించారు.




# మిచెల్ మార్ష్ వికెట్ విషయంలో వివాదం



అడిలైడ్ టెస్టులో థర్డ్ అంపైర్ నిర్ణయం సంచలనం సృష్టించింది. పెర్త్ టెస్టు తర్వాత మరోసారి టీమ్‌ఇండియాపై చెత్త నిర్ణయాలు తీసుకుంటుందంటూ ఆరోపణలు వస్తున్నాయి. నిజానికి, పింక్ బాల్ టెస్ట్ రెండో రోజున, అశ్విన్ వేసిన బంతికి మిచెల్ మార్ష్ ఎల్‌బిడబ్ల్యూ అప్పీల్ చేశారు. దానిని ఫీల్డ్‌లో ఉన్న అంపైర్ నాటౌట్‌గా ప్రకటించాడు. ఈ నిర్ణయానికి వ్యతిరేకంగా భారత జట్టు డీఆర్ఎస్‌ను ఉపయోగించినప్పటికీ విజయం సాధించలేదు. ఎందుకంటే, సరైన విచారణ లేకుండానే థర్డ్ అంపైర్ మార్ష్‌కు అనుకూలంగా నిర్ణయం తీసుకున్నాడు. అంపైర్ నిర్ణయంతో భారత ఆటగాళ్లు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సోషల్ మీడియాలో అభిమానులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. 64వ ఓవర్లో మార్ష్ వికెట్ పడటంతో వివాదం నెలకొంది. ఈ ఓవర్ నాలుగో బంతికి ఎల్‌బీడబ్ల్యూ కోసం అప్పీల్ వచ్చింది. టీమ్ ఇండియా సమీక్షించినప్పుడు, థర్డ్ అంపైర్ స్నికో మీటర్‌ను మాత్రమే తనిఖీ చేశాడు. ఏకకాలంలో వచ్చిన శబ్దం కారణంగా, బంతి ముందుగా మార్ష్ బ్యాట్‌కు తగిలిందని భావించాడు. ఈ విషయంలోనే వివాదం నడుస్తోంది. ప్రోటోకాల్ ప్రకారం, ఇటువంటి పరిస్థితులలో బాల్ ట్రాకింగ్, అల్ట్రా ఎడ్జ్ గమనించాల్సి ఉంటుంది. కానీ, థర్డ్ అంపైర్ దానిని తనిఖీ చేయలేదు. ఈ నిర్ణయంపై వ్యాఖ్యాతలు కూడా ఆశ్చర్యపోయారు.

# ఇంగ్లాండ్ అరుదైన రికార్డ్

## 500000 పరుగులతో ప్రపంచంలోనే ఏకైక జట్టుగా రికార్డ్

ఇంగ్లాండ్ క్రికెట్ జట్టు ప్రపంచ రికార్డు క్రియేట్ చేసింది. 147ఏళ్ల టెస్టు హిస్టరీలో 5 లక్షల పరుగుల మార్క్ క్రాస్ చేసిన తొలి జట్టుగా నిలిచింది. న్యూజిలాండ్‌తో జరుగుతున్న రెండో టెస్టు సెకండ్ ఇన్నింగ్స్‌లో ఇంగ్లాండ్ ఈ మైలురాయి అందుకుంది. 1082 మ్యాచ్‌ల్లో ఇంగ్లాండ్ ఇప్పటివరకు 500000ం పరుగులు చేసింది. ఇంగ్లాండ్ టెస్టు హిస్టరీలో 1082 మ్యాచ్‌ల్లో 399 విజయాలు నమోదు చేయగా, 355 డ్రా చేసుకుంది. 327 మ్యాచ్‌ల్లో ఓడింది.ఇంగ్లాండ్ తర్వాత ఈ లిస్ట్‌లో రెండో స్థానంలో ఆస్ట్రేలియా ఉంది. ఆసీస్ 4 లక్షల 28 వేల పైచిలుకు పరుగులు చేసింది. టీమ్‌ఇండియా 2 లక్షల 78వేల పైచిలుకు పరుగులతో మూడో స్థానంలో కొనసాగుతోంది. ఇంగ్లాండ్ బ్యాటర్లంతా కలిపి టెస్టుల్లో ఇప్పటివరకు 929 సెంచరీలు బాదారు. అత్యధికంగా జో రూట్ 35 శతకాలతో టాప్‌లో ఉన్నాడు. ఇక ఆస్ట్రేలియా ప్లేయర్లంతా కలిసి 592 సెంచరీలు బాదగా, టీమ్‌ఇండియా ఆటగాళ్లు 552 శతకాలతో మూడో స్థానంలో ఉన్నారు.



# ఆస్ట్రేలియన్ ఓపెన్‌కు సుమిత్

భారత టెన్నిస్ సింగిల్స్ టాప్ ఆటగాడు సుమిత్ నగాల్ వచ్చే ఏడాదిలో తొలి గ్రాండ్‌స్లామ్ ఆస్ట్రేలియన్ ఓపెన్‌లో మెయిన్ డ్రాకు అర్హత సాధించాడు. నిరుడు క్వాలిఫయింగ్ రౌండ్లు ఆడిన సుమిత్.. ఈసారి మాత్రం నేరుగా చోటు దక్కించుకున్నాడు. వచ్చే జనవరి 12 నుంచి 26 వరకు జరిగే ఈ గ్రాండ్‌స్లామ్‌లో తలపడే క్రీడాకారుల జాబితాను టెన్నిస్ ఆస్ట్రేలియా శుక్రవారం ప్రకటించింది. పురుషులు, మహిళల సింగిల్స్ మెయిన్ డ్రాలో ఆడేందుకు ఆటగాళ్ల కటాఫ్ ర్యాంక్ 98. దీంతో ప్రస్తుతం సింగిల్స్‌లో 98వ ర్యాంక్‌లోనున్న సుమిత్.. ప్రధాన రౌండ్‌కు అర్హత సాధించాడు. ఇక.. పురుషులు, మహిళల డిఫెండింగ్ చాంపియన్లుగా టాప్‌సీడ్లు సినర్, సబలెంకా బరిలోకి దిగనున్నారు.



## పుష్ప.2కు అండగా నిలిచిన

# జాన్వీకపూర్



అల్లు అర్జున్ నటించిన 'పుష్ప 2' సినిమాకు హాలీవుడ్ చిత్రం ఇంటర్‌స్టెల్లార్ సినిమాకు సంబంధించి ఉత్తరాదిలో వివాదం నడుస్తున్న విషయం తెలిసిందే. హాలీవుడ్ దర్శకుడు క్రిస్టోఫర్ నోలాన్ దర్శకత్వంలో వచ్చిన చిత్రం ఇంటర్‌స్టెల్లార్. 2014లో విడుదలైన ఈ చిత్రం హాలీవుడ్‌లోనే కాకుండా ఇండియాలోను మంచి కలెక్షన్లు సాధించింది. అయితే ఈ సినిమా 10 ఏండ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా మేకర్స్ రీ రిలీజ్ ప్లాన్ చేశారు. ఈ సినిమాను ఐమాక్స్ వెర్షన్ మాత్రమే రిలీజ్ చేయనుండగా.. ఇండియాలో కాకుండా వరల్డ్ వైడ్‌గా విడుదల చేస్తుంది చిత్రబృందం. దీనికి ముఖ్య కారణం ఇండియాన్ ఐమాక్స్‌ల్లో 'పుష్ప 2' ఉండటం. దీంతో ఇండియన్స్‌కు అసలు సినిమాలు చూడడం రాదని.. సైన్స్ ఫిక్షన్ వదిలేసి మాస్ సినిమాలకు ఎంకరేజ్ చేస్తున్నారని కొందరూ కామెంట్లు చేయడం మొదలుపెట్టారు. అయితే ఈ వివాదంపై బాలీవుడ్ నటి జాన్వీ కపూర్ స్పందిస్తూ.. 'పుష్ప2' సినిమాకు మద్దతుగా నిలిచింది. జాన్వీ మాట్లాడుతూ.. 'పుష్ప 2' కూడా ఒక సినిమానే కదా.. ఇంటర్‌స్టెల్లార్ సినిమాతో ఈ సినిమాను పోలుస్తూ ఎందుకు తక్కువ చేస్తున్నారు. ఏ హాలీవుడ్ సినిమాను మీరు సపోర్ట్ చేస్తున్నారో వాళ్లే ఇప్పుడు ఇండియన్ సినిమాల గురించి చర్చించుకుంటున్నారు.. ప్రశంసలు కురిపిస్తున్నారు. కానీ మనం మాత్రం మన సినిమాలను తక్కువ చేసుకుంటూ మనల్ని మనమే అవమానించుకుంటూ ఉండిపోతున్నాం. ఇలాంటివి చూసినప్పుడు బాధగా ఉంటుంది అంటూ జాన్వీ రాసుకోచ్చింది. కాగా ప్రస్తుతం ఇందుకు సంబంధించిన పోస్ట్ వైరల్‌గా మారింది.


## అమీర్‌ఖాన్ తనయుడితో

# సాయిపల్లవి ప్రేమాకథ



దక్షిణాదిలో తిరుగులేని గుర్తింపును సంపాదించుకున్న అగ్ర కథానాయిక సాయిపల్లవి ఇప్పుడు బాలీవుడ్‌పై దృష్టి పెడుతున్నది. 'రామాయణ' చిత్రం ద్వారా ఆమె హిందీ చిత్రసీమలోకి అడుగుపెడుతున్న విషయం తెలిసిందే. ఈ సినిమాతో పాటు అమీర్‌ఖాన్ తనయుడు జునైద్‌ఖాన్‌తో కలిసి ఓ ప్రేమకథా చిత్రంలో నటిస్తున్నది. అమీర్‌ఖాన్ నిర్మాతగా వ్యవహరిస్తున్న ఈ సినిమాకు సునీల్‌పాండే దర్శకుడు. ఈ చిత్రానికి 'ఏక్ దిన్' అనే టైటిల్‌ను ఖరారు చేశారు. ఈ విషయాన్ని అమీర్‌ఖాన్ స్వయంగా వెల్లడించారు. హృద్యమైన ప్రేమకథాంశమిదని, ఈ సినిమాతో సాయిపల్లవి ఉత్తరాది యువతకు చేరువ వుతుందని చిత్రబృందం పేర్కొంది. ఇదిలావుండగా ఇటీ వల విడుదలైన 'అమరన్' చిత్రంలో సాయిపల్లవి అద్భుతాభినయానికి సర్వత్రా ప్రశంసలు లభిస్తు న్నా యి. ఈ సినిమా బాలీవుడ్‌లో కూడా హిట్‌గా నిలిచింది. ఈ నేపథ్యంలో సాయిపల్లవి హిందీ సిని మాల తాలూకు అప్‌డేట్స్‌పై అక్కడి అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

# ప్లీజ్ అలాంటి సినిమాలు తీయొద్దు : అమీర్‌ఖాన్



పురుషాధిక్యాన్ని, పితృస్వామ్య భావనలను ప్రతిబింబించే సినిమాలను తాను వ్యతిరేకిస్తానని, అలాంటి కథలు సమా జాన్ని కొన్ని ఏళ్లు వెనక్కి తీసుకెళ్తాయని వ్యాఖ్యా నించారు బాలీవుడ్ అగ్ర నటుడు, మిస్టర్ పర్‌ఫెక్షనిస్ట్ అమీర్‌ఖాన్. ఇటీవల ఓ అంతర్జాతీయ న్యూస్ ఛానల్‌కు ఇచ్చిన ఇంట ర్వ్యూలో ఆయన పైవిధంగా స్పం దించారు. 'గతకొంత కాలంగా మేల్ డామినేట్ స్టోరీస్ ఎక్కువగా వస్తున్నాయి. దశాబ్దాల కిందటే సమసి పోయి న పితృస్వామ్య భావాలను ప్రోత్సహించే కథాంశాలను తెరకెక్కి స్తున్నారు. అలాంటి చిత్రాలు బాక్సాఫీస్ వద్ద మంచి విజయా లను సాధిస్తున్నా యి. ఈ ధోరణి మంచిది కాదు. ఇప్పుడు సమాజం అన్ని రంగాల్లో ఆధునిక ఆలోచనలతో పురోగమిస్తు న్నది. అయి నా ఇప్పటికీ పరిష్కారించాల్సిన సామాజిక సమస్య లున్నా యి. వాటిపై దృష్టి పెడితే సమాజ అభ్యున్నతికి సృజనా త్మక మార్గంలో సహాయం చేసినవాళ్లమవుతాం. స్త్రీకి కొంత మేరకే స్వేచ్ఛనివ్వాలనే ఆలోచనలు పురుషుల్లోని అభద్రతా భా వాన్ని సూచిస్తాయి. నేటి స్త్రీలు స్వీయ నిర్ణయాలతో ముందు కెళ్తున్నారు. వారిని ప్రోత్సహించాల్సిన బాధ్యత పురుషలపై ఉంది' అని అమీర్ వ్యాఖ్యానించారు. స్త్రీ సాధి కారత ప్రధానాం శంగా ఆయన నిర్మించిన 'లాపతా లేడీ స్' చిత్రం ప్రశంసలతో పాటు ఈ ఏడాది భారత్ నుంచి ఆస్కార్ బరిలో పోటీపడుతున్న అధికారిక చిత్రంగా నిలి చింది. ప్రస్తుతం అమీర్‌ఖాన్ 'తారే జమీన్ పర్' సీక్వెల్‌ను తెరకెక్కిస్తున్నారు. వచ్చే ఏడాది విడుదల కానుంది.

# హీరోయిన్‌ను పెళ్లాడిన కలర్‌ఫొటో డైరెక్టర్



కలర్ ఫొటో సినిమాతో గుర్తింపు తెచ్చుకున్న దర్శకుడు సందీప్ రాజ్, నటి చాందినీ రావు మూడు ముళ్ల బంధంలోకి అడుగు పెట్టారు. తిరుమలలో వీరిద్దరి పెళ్లి ఘనంగా జరిగింది. ఈ వేడుకకు హీరో సుహాస్ దంపతులతో పాటు నటుడు వైవా హర్ష తదితరులు హాజరై సందడి చేశారు. సందీప్ పెళ్లికి సంబంధించిన వీడియోలు ప్రస్తుతం సోషల్‌మీడియాలో వైరల్ గా మారాయి. కలర్‌ఫొటో సినిమాతో డైరెక్టర్‌గా మంచి ఫేం సంపాదించాడు సందీప్‌రాజ్. ప్రముఖ యూట్యూబ్ ఛానల్ ఛాయి బిస్కెట్‌లో షార్ట్ ఫిలిమ్స్‌తో కెరీర్ మొదలుపెట్టిన ఈ యంగ్ టాలెంటెడ్ డైరెక్టర్ డెబ్యూ సినిమాగా కలర్ ఫొటో ఓటీటీలో విడుదలై బ్లాక్ బస్టర్ హిట్ కొట్టింది. నటి చాందీని రావు విషయానికి వస్తే.. కలర్‌ఫొటో, రణస్థలి, హెడ్ అండ్ టేల్స్‌తోపాటు పలు వెబ్ సిరీస్‌లలో నటించించింది. చాందిని రావు ప్రొడక్షన్ హౌస్‌ను కూడా మెయింటైన్ చేస్తుంది. సందీప్ రాజ్ ప్రస్తుతం రోషన్ కనకాలతో సినిమా ప్రకటించాడని తెలి సిందే. ప్రీ ప్రొడక్షన్ పనులు కొనసాగుతున్నాయి. త్వరలోనే షూటింగ్ షురూ కానున్న ఈ చిత్రం 2025లో విడుదల కానుంది.

## సాయిపల్లవితో

# నటించాలంటే భయం : చైతన్య



టాలీవుడ్ అగ్ర కథానాయికలలో సాయిపల్లవి ఒకరు. భాను మతి హైబ్రిడ్ పిల్లా అంటూ ఫిదా సినిమాతో తెలుగు ఇండస్ట్రీ లోకి ఎంట్రీ ఇచ్చి మొదటి సినిమాతోనే కుర్రకారు మనసులను దోచుకుంది ఈ భామ. అనంతరం మిడిల్ క్లాస్ అబ్బాయి, పడి పడి లేచే మనసు, లవ్ స్టోరీ, శ్యామ్ సింగరాయ్, విరాట పర్వం తదితర చిత్రాలతో మంచి గుర్తింపు తెచ్చుకుంది ఈ భామ. ప్రస్తుతం నాగ చైతన్యతో తండేల్ అనే సినిమాలో నటిస్తుంది. అయితే రీసెంట్‌గా ఒక టాక్ షోలో పాల్గోన్న నాగ చైతన్య సాయి పల్లవి గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశా డు. దగ్గుబాటి హోస్ట్‌గా చేస్తున్న టాక్ షో ది రానా దగ్గుబాటి షో. ప్రముఖ ఓటీటీ వేదిక అమెజాన్ ప్రైమ్ వీడి యోలో ప్రసారమవుతున్న ఈ షోలోరీసెంట్‌గా నాగ చైతన్య గెస్ట్‌గా వచ్చాడు. అయితే షోలో భాగంగా రానా సాయిపల్లవి గురించి అడుగగా.. చైతూ మాట్లాడుతూ సాయి పల్లవితో నటించాలి అన్న..డాన్స్ చేయాలన్న భయం వచ్చేస్తది బావ (రానా). నువ్వు సాయి పల్లవితో విరా ట పర్వ ం సినిమా చేసి ఒక్క సాంగ్ కూడా పెట్టకుండా భలే తప్పించుకున్నావు. కానీ నాకు అలా లేదుతనతో చేసేట ప్పుడు నేను బానే చేస్తున్నానా అని సందే హం వస్తుంది అంటూ నాగ చైత న్య చెప్పుకోచ్చాడు. కాగా ఇందుకు సంబంధిం చిన వీడియో వైర ల్‌గా మారింది.

## ఇంకేప్పుడు నటించొద్దు

# అన్నారు..? : రష్మిక



'పుష్ప 2'తో పాన్ ఇండియా స్థాయిలో అభినందనలు అందుకుంటున్న అందాల రష్మిక.. తన తాజా ఇంటర్వ్యూ ద్వారా ఆనందాన్ని వ్యక్తంచేస్తూ.. పలు ఆసక్తికరమైన విషయాలను వెల్లడించింది. "శ్రీవల్లి' లాంటి పాత్ర చేసినందుకు నన్నందరూ మంచి నటి అని మెచ్చు కుంటున్నారు. కానీ నా స్కూల్ టైమ్‌లో ఓసారి స్టేజ్ షో చేశా. అది ఎవరికీ నచ్చలేదు. కొందరైతే.. 'ఇంకెప్పుడూ నటించకు' అని ఉచిత సలహా కూడా పారేశారు' అంటూ అందంగా నవ్వేసింది రష్మిక. ఇంకా చెబుతూ 'పదిమందిలో ఉన్నప్పుడు అక్కడ నన్నెవరూ నవ్వుతూ పలకరించకపోతే.. ఆ ప్రదేశంలో నేనుండలేను. అది నా బలహీనత. అంతేకాదు, కొన్ని రూమర్ల వల్ల కూడా కన్నీరు పెట్టుకున్న సంద ర్భాలున్నాయి. నా రెమ్యు నరేషన్ గురించి ఏవేవో రాశారు. నిజానికి డబ్బు గురించి అస్సలు పట్టించుకోను. తొలి సినిమాకు తీసుకున్న పారితోషికం కేవలం రెండు న్నర లక్షలు. నాకు క్యారెక్టర్ ముఖ్యం. అయితే.. డబ్బు తక్కువ ఇచ్చినా పర్లేదు కానీ.. ఫ్రీగా మాత్రం చేయకూడదనేది నా పాలసీ' అని చెప్పారు 'ఓ మంచి బయోపిక్‌లో నటించాలి. అలాగే.. 'బాహుబలి'లో దేవసేన లాంటి పాత్ర చేయాలి. ఈ రెండు కోరికలు ఎప్పుడు తీర తాయా అని ఎదురు చూస్తున్నా' అని తెలిపారు రష్మిక.ప్రస్తుతం రెయిన ్‌బో,ది గర్ల్‌ఫ్రెండ్, కుబేర, సికిందర్, ఛావా, థామ చిత్రాల్లో నటిస్తూ ఆమె బిజీబిజీగా ఉన్నది.